ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
బుధవారం 5 ఫిబ్రవరి 2025



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ :18004251442

యాదాద్రి :1800 425 7106

సూర్యాపేట :1800 425 1972


చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.131	210	240
సూర్యాపేట	రూ.130	200	230
నల్లగొండ	రూ.130	200	230


ఉష్ణోగ్రత గరిష్ఠం 31.0 । కనిష్ఠం 18.8





చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఇందిర దంపతులు గణపతి పూజలో కూర్చుని అఖండ దీపాన్ని వెలిగించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ●6లో..



ప్రాజెక్టుల పనులు ముమ్మరం

- అమెరికా నుంచి చెన్నైకి చేరిన టన్నెల్ బేరింగ్
- త్వరలో ప్రారంభంకానున్న సొరంగమార్గం పనులు
- డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టు పనుల్లో కదలిక



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జిల్లాలోని ప్రాజెక్టుల పనుల్లో వేగం పెరిగింది. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు తాగు, సాగునీటిని అందించే పనులకు సీఎం రేవంత్‌రెడ్డి నిధులు కేటాయించడంతో పనులు చకచకా సాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని శ్రీశైలం సొరంగమార్గం, ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టు పనులు వేగిరం కావడంతో ఇటు రైతులు, అటు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం సొరంగమార్గం పనులు 2007లో రూ.1,925కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించగా నిధుల్లేక పనులు నిలిచిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ పనులపై దృష్టిసారించి యంత్ర పరికరాలకు ఆర్డర్ ఇచ్చింది. దీంతో టన్నెల్ బేరింగ్ యంత్రం అమెరికా నుంచి చెన్నైకి చేరింది. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా మన్నెవారిపల్లికి చేరుకోవడానికి మరో నెల రోజులు పట్టవచ్చని అధికారులు చెబుతున్నారు. డిండి ఎత్తిపోతల పథకంపై సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు పలు పర్యాయాలు సమీక్షలు నిర్వహించి ఎదుళ్ల నుంచి డిండి ఎత్తిపోతలకు నీరు అందించేందుకు క్యాబినెట్‌లో తీర్మానం చేసి, నిధులు కేటాయించడంతో ఆయా ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నక్కలగండి రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులందరికీ ప్రభుత్వం పరిహారం, పునరావాసం కల్పించింది.

●7లో.. - (ఆంధ్రజ్యోతి-దేవరకొండ)



చిక్కరు.. దొరకరు!

వ్యవసాయ అనుబంధరంగమైన ఉద్యాన పంటల సాగుపై ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నీలినీడలు అలుముకుంటున్నాయి. ఉద్యాన పంటలు ప్రధానంగా బత్తాయి, నిమ్మ, ఆయిల్‌పామ్‌తో పాటు బొప్పాయి, కూరగాయలు, పండ్లు, పూలు, అలంకరణ మొక్కలు అందులో భాగంగా ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం పాత ఉమ్మడి జిల్లాలో 59 మండలాలకు ఉన్న హెచ్‌వోలతోనే సరిపెడుతూ, ఉద్యానశాఖలో కొత్తగా ఒక పోస్టును కూడా పెంచలేదు. 8 నుంచి 10 మండలాలకు ఒక హెచ్‌వో (హార్టికల్చర్ అధికారి) మాత్రమే ఉండటంతో శాఖ పనితీరుపై రైతులు పెదవి విరుస్తున్నారు. హెచ్‌వోలు రైతులకు అందుబాటులో ఉండటం లేదని ఆరోపిస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

- రైతులకు అందుబాటులో ఉండని ఉద్యానశాఖ అధికారులు
- తోటలకు తెగుళ్లు సోకితే సలహాలు, సూచనలు కరువు
- పాత ఉమ్మడి జిల్లాలో హెచ్‌వోల తోనే కొనసాగుతున్న శాఖ
- భవిష్యత్‌లో తోటల విస్తరణకు విఘాతం

గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పండ్ల తోటల సాగులో దేశంలో నెంబర్‌వన్‌గా ఉండగా, కాలక్రమేణా అట్టడుగుకు పడిపోతోంది. గతంలో 3.50లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు ఉండగా, ప్రస్తుతం మూడు జిల్లాల్లో 70 నుంచి 80వేల ఎకరాలకు మించి పండ్ల తోటలు లేవు. ప్రభుత్వం ప్రస్తుతంఆయిల్‌పామ్, కూరగాయల సాగుపై దృష్టిసారించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయిల్‌పామ్ సుమారు 17వేల ఎకరాల్లో సాగవుతోంది. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 12వేల ఎకరాలు, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో 5వేల ఎకరాల్లో సాగవుతోంది. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సాహించాలనే ఆలోచనతో ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ఇస్తోంది. కూరగాయలు 6వేల ఎకరాల్లో సాగవుతున్నాయి. దొండ పందిర్లు 800 ఎకరాల్లో ఉండగా, ఇతర కూరగాయలు కూడా రైతులు సాగుచేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 90యూనిట్ల కూరగాయల సాగుకు నిధులు మంజూరు చేసింది. ఎన్నికల కోడ్ రావడంతో కొత్త పథకాలు మంజూరు చేసే అవకాశం లేకపోవగా, పాత పథకాలు వెనుకబడ్డాయి. ప్రస్తుతం ఒక్క నల్లగొండ జిల్లాలో మాత్రమే బత్తాయి 43వేల ఎకరాలకు పడిపోగా, నిమ్మ 9వేల ఎకరాల్లో సాగవుతోంది.

ధరల హెచ్చుతగ్గు...

బత్తాయి, నిమ్మకు సంబంధించి తరచూ మార్కెట్, ధరలపై గందరగోళంగా ఉంది. ఎప్పుడు ధర తగ్గుతుందో, ఎప్పుడు పెరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో రైతులు ఉన్నారు. దీంతో బత్తాయి, నిమ్మ తోటల సాగుకు వెనుకంజ వేస్తున్నారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగుకే మొగ్గు చూపుతుండగా, ఆ తరువాత కూరగాయాలు, నిమ్మ, బత్తాయిపై దృష్టి పెట్టింది. రానున్న రోజుల్లో సైతం రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగునే ప్రోత్సహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిమ్మ, బత్తాయికి తెగుళ్ల బెడద అధికంగా ఉండటం సమస్యగా మారింది. దీనికి తోడు నిమ్మకు మాత్రమే నకిరేకల్‌లో మార్కెట్ ఉండగా, బత్తాయికి మాత్రం ఉమ్మడి జిల్లాలో మార్కెట్ లేదు. దీంతో వ్యాపారులు, దళారులు రైతుల నుంచి బత్తాయి కొనుగోలు చేసి ఢిల్లీ, పశ్చిమబెంగాల్, ముంబై వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. హైదరాబాద్‌లో కూడా సరైన ధరలు దక్కని పరిస్థితి ఉంది. కరోనా సమయంలో బత్తాయి రైతులు తీవ్ర ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యానశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం, ప్రభుత్వం సైతం పట్టించుకోకపోవడంతో బత్తాయి, నిమ్మ రైతులు అయోమయంలో పడ్డారు. ఆయిల్‌పామ్ సాగువైపు రైతులు మొగ్గు చూపేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా మొక్కలు పంపిణీ చేసే కంపెనీల ప్రతినిధులకు అనుభవం లేక రైతులకు ఏదైనా సమస్య వస్తే వారికి వివరించి పరిష్కరించే పరిస్థితి లేదని తెలుస్తోంది. దీనికి తోడు హెచ్‌వోలు సైతం పండ్ల తోటల రైతులకు, ఆయిల్‌పామ్ సాగు రైతులకు అందుబాటులో ఉండటం లేదు. ఎవరైనా చిన్న, సన్నకారు రైతు ఫోన్ చేస్తే ఏదో ఒక మండలం, ఊరు పేరు

- మిగతా 7వ పేజీలో...



పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులతో ఎస్పీ శరత్‌చంద్ర పవార్

పతకాలు సాధించడం అభినందనీయం

ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి మీట్‌లో జిల్లా పోలీస్‌శాఖకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. కరీంనగర్‌లో జనవరి 28 నుంచి ఈ నెల 1వ తేదీ వరకు జరిగిన స్టేట్ స్పోర్ట్స్ మీట్‌లో వివిధ క్రీడాంశాల్లో జిల్లా పోలీసులు పతకాలు సాధించగా, వారిని మంగళవారం తన కార్యాలయంలో ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇదే స్ఫూర్తితో నిరంతరం సాధన చేస్తూ ముందుకు సాగాలన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయికి ఎదగాలన సూచించారు. స్టేట్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీస్ క్రీడాకారులు 800 మీటర్ల మెన్ అండ్ ఉమెన్‌లో రెండు బంగారు పతకాలు, స్విమ్మింగ్‌లో రెండు బంగారు, రెండు సిల్వర్, 1500 మీటర్ల ఉమెన్ పోటీల్లో ఒక సిల్వర్ మెడల్ సాధించారు. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో సిల్వర్, వాలీబాల్, కబడ్డిలో సిల్వర్, హాకీలో కాంస్య పతకాలు సాధించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు హరిబాబు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

చండూరు రూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): బాలింతలు, గర్భిణులు, మహిళలు, పిల్లలు పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలని ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (ఐజీడీ) డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సురేష్ బాబు, ఔట్‌రిచ్ వర్కర్ (ఓఆర్‌డబ్ల్యూ) అనురాధ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పుల్లెంల, కొండాపురం గ్రామాల్లో ఐటీసీ స్మార్ట్ ఇండియా సహకారంతో ఐజీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన అయోడిన్ లోపం నివారణ, పౌష్టికాహార ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అయోడిన్ లోపంతో గర్భిణులు, బాలింతలు, కౌమార బాలికలు పలు రుగ్మతలు ఎదుర్కొంటారని అన్నారు. పెరటి తోటల్లో కాలానుగుణంగా దొరికే పండ్లు, ఆకుకూరలు క్రమం విధిగా తినాలని సూచించారు. అయోడిన్ లోపంతో థైరాయిడ్, గాయిటర్ వంటి వ్యాధులు వస్తాయన్నారు. అంతా సమతుల్య ఆహారం, అయోడిన్ ఉప్పు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



గ్రామీణ ఉత్పత్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయ సంఘాల మహిళలు జాతీయ స్థాయి వ్యాపారవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీటీడీలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం సహాయ మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన మినీ సరస్ ఫెయిర్-2025ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వశాఖల నుంచి అవసరమైన మద్దతు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తొలిసారి నల్లగొండలో ఉమ్మడి జిల్లా మహిళా సంఘాల సరస్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. మహిళా సంఘాల ఉత్పత్తులను సోషల్ మీడియా, అమెజాన్ లాంటి ఆన్‌లైన్ మార్కెట్‌లో కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలతోపాటు ప్రభుత్వ సిబ్బంది, అధికారులు మినీ సరస్‌ను సందర్శించి ఉత్పత్తులు కొనుగోలు చేసి మహిళా సంఘాలకు మద్దతు ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్ స్టాళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పేదరిక నిర్మూలన సంస్థ డైరెక్టర్ పీడబ్ల్యూ.జాన్సన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకుడు జి.కోటేశ్వరరావు, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎన్.పద్మ, పరిశ్రమల శాఖ జీఎం వి.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

నాంపల్లిలో రైతుల ధర్నా



నాంపల్లి విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

నాంపల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని మండలంలోని ఎస్‌డబ్ల్యూ లింగోటం రైతులు డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యతో తరచూ మోటార్లు కాలిపోతున్నాయని మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఎంపీటీసీ బెక్కం రమేష్ మాట్లాడుతూ, నెల రోజుల నుంచి విద్యుత్ సమస్యతో రైతులు సతమతమవుతున్నారని, ఈ విషయంపై అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించడంలేదన్నారు. గ్రామానికి లైన్‌మెన్ లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని వాపోయారు. అధికారులు స్పందించి గ్రామానికి లైన్‌మెన్‌ను కేటాయించడంతోపాటు విద్యుత్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు నల్లగాసు శ్రీశైలం, గడ్డి పుల్లయ్య, గోదాసు అంజయ్య, సురిగి నర్సింహ, తిరుమని పెద్ద భిక్షమయ్య, చిన్న భిక్షమయ్య, లింగయ్య, శివ, మల్లేష్, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, గెలిచాక వాటిని తుంగలో తొక్కిందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతపల్లి సుభాష్, రేటినేని ముత్యపురావు, రమావత్ తులసిరాం, ఇస్లావత్ అభిషేక్, బషీర్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయి వైద్య సేవలందించాలి



పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

దామరచర్ల, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పేదలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ కేంద్రం బృందం ప్రతినిధులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బృందం సభ్యులు సందర్శించారు. ఇక్కడ అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల తీరును పరిశీలించారు. వైద్య సేవలు అందుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. పేదలకు పూర్తిస్థాయి వైద్య సేవలను అందించేలా పనిచేయాలని సూచించారు. కేంద్ర బృందంలో రీసెర్చ్ అధికారి కార్తీక్, డాక్యుమెంటేషన్ అధికారి దేవ్‌రాజ్, తదితరులు ఉండగా, వారి వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో గీతావాణి, మండల వైద్యాధికారి ఆడావత్ నాగేశ్వర్‌రావు, సిబ్బంది ఉన్నారు.

దశాబ్దాల కిందట చెర్వుగట్టు ఇలా..



అతి ప్రాచీన చరిత్రను కలిగిన క్షేత్రం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవాలయం. త్రేతాయుగంలో పరుశురాముడు ప్రతిష్ఠించిన ఆఖరి శివలింగంగా ప్రాచుర్యంలో ఉంది. భక్తుల కొంగుబంగారంగా నిత్యం పెద్దసంఖ్యలో భక్తులు వస్తున్న ఈ ఆలయానికి 40 ఏళ్ల కిందట కేవలం స్థానికులు మాత్రమే వెళ్లి దర్శించుకునే వారు. అనతికాలంలోనే ప్రసిద్ధ శైవక్షేత్రంగా ప్రాచుర్యం పొందింది. నేడు చుట్టుపక్కల జిల్లా వాసులకు కూడా ఇలవేల్పుగా రామలింగేశ్వరస్వామి మారాడు. వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో 40 ఏళ్ల కింద ఎలాంటి పరిస్థితులు ఉండేవి, పూజలు ఎలా జరిగేవో గ్రామస్థుల మాటల్లో తెలుసుకుందాం..

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)

నాడు గుట్ట నేడు భక్తజనగట్టు

- 40 ఏళ్లలో మారిన చెర్వుగట్టు దేవస్థానం రూపురేఖలు
- 1968-69లో దేవాదాయ శాఖ పరిధిలోకి
- మొదట్లో ఒక క్లర్క్, అటెండర్, ● నేడు డీసీ కేడర్ స్థాయికి
- నాడు రోజుకు 20కి మించని భక్తులు
- నేడు పెద్దసంఖ్యలో రాక

నాడు బండరాళ్లు, నేడు ఆలయాలు

చెర్వుగట్టుపై ప్రధానాలయం మినహా గుట్టపై ఉన్న ఇతర ఉపాలయాల దేవతామూర్తులు సైతం ఆ రోజుల్లో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ బండరాళ్లకే పరిమితమైనట్టుగా ఉండేవి. గుట్టపైకి భక్తులు మెట్లమార్గం ద్వారానే చేరుకునే వారు. పూజారులు కూడా ఉదయం నీటి బిందె పట్టుకుని మెట్లెక్కి గుడికి చేరుకుని స్వామివారికి అభిషేకం, నిత్యపూజలు చేసి ఆరగింపు అనంతరం గుడి మూసి కిందకు వచ్చే వారు. అప్పట్లో రోజుకు 20 మంది కంటే ఎక్కువ భక్తులు వచ్చే వారు కాదు. విద్యుత్ సౌకర్యం ఉండేది కాదు. కానీ 1969లో దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చాక దినదినాభివృద్ధి చెందుతూ నేడు డీసీ కేడర్ హోదాకు చేరుకుంది. ఏ ప్రభుత్వాలు ఉన్నా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ వచ్చారు. ఆలయాలకు కొత్తగా విమాన, రాజగోపురాలు, ప్రాకార మండపాలు, కల్యాణ మండపాలు నిర్మించడంతో క్షేత్ర ప్రాశస్త్యం పెరిగింది. ఘాట్‌రోడ్, సత్రాల వంటి వసతులు పెరగడంతో భక్తులు పెద్దసంఖ్యలో వచ్చేందుకు దోహదపడింది. అమావాస్య రోజు 50వేలకు మించి భక్తులు వస్తుంటారు. ప్రస్తుత వార్షికాదాయం సుమారు రూ.10 కోట్లు దాటుతోంది.

నాడు



చెర్వుగట్టుపై ప్రధానాలయం ముందుభాగం

నేడు



చెర్వుగట్టుపై ప్రధానాలయంలో నేడు ఏర్పాటు చేసిన రేకుల షెడ్లు

● నేడు సోమవారం వచ్చే జనమే నాడు జాతర జనం



చెర్వుగట్టుకు నేడు సోమవారం ఎంత పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నారో 40ఏళ్ల కిందట కేవలం జాతర సమయంలో మాత్రమే వచ్చే వారు. ప్రతీఏటా బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి సేవలు జరిగేవి. పల్లకి, అశ్వవాహన, పర్వత, గజ వాహన సేవలకు మేం సిద్ధం చేసే వాళ్లం. మెట్ల మార్గమే ఉన్నపుడు అప్పట్లో కేవలం 20 నుంచి 30 మంది మాత్రమే భక్తులు సందర్శించేవారు. నేడు పెద్దసంఖ్యలో వస్తున్నారు. అప్పట్లో ప్రసాదాల విక్రయం లేదు. జాతర సమయంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు టెండరు ద్వారా పులిహోరా, లడ్డూ ప్రసాదాలను తయారు చేసి విక్రయించేవారు.

● బైరోజు శంకరాచారి, చెర్వుగట్టు

● లచ్చిరెడ్డి హయాం నుంచే అభివృద్ధి



చెర్వుగట్టు దేవస్థాన చైర్మన్‌గా మా సోదరుడు రేగట్టె లచ్చిరెడ్డి హయాం నుంచే అభివృద్ధికి బాటలుపడ్డాయి. తదుపరి నియామకమైన పాలకమండళ్లు అభివృద్ధిని కొనసాగించాయి. పార్వతీ మాత ఆలయం తూర్పు భాగాన పెద్ద బావి బొంద ఉండేది. దానిని పూడ్పించాడు. ఎల్లారెడ్డిగూడెం వద్ద ఆర్చిగేటు నిర్మించారు. పార్వతమ్మ గుడికి ఆలయ పూజారులు పూర్తిస్థాయిలో సమయమివ్వకుంటే వేరే గ్రామాల నుంచి పూజారులను పిలిపించి పూజలు కొనసాగించారు. అప్పట్లో అంతగా వాహన సౌకర్యం లేకపోవడంతో ఎడ్లబండ్లపై భక్తులు వచ్చే వారు. వ్యవసాయ బావుల్లో నీటిని తెచ్చుకుని చెట్ల కింద వంటలు చేసుకునేవారు.

● రేగట్టె నర్సిరెడ్డి, మాజీ డైరెక్టర్

● 1968లో ఎండోమెంట్ పరిధిలోకి



చెర్వుగట్టు దేవస్థానం 1968లో దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లింది. నాకంటే ముందు ఆలయానికి చైర్మన్‌గా పనిచేసిన వారి హయాంలో ఏడుగురు సభ్యులతో పాలక వర్గం ఉండేది. దేవస్థానంలో కూడా కేవలం ఒకరిద్దరు సిబ్బంది మాత్రమే పనిచేసేవారు. 1983-88 వరకు చైర్మన్‌గా నేను పనిచేసిన సమయంలో భక్తులు కట్టిన ఓ రేకు షెడ్డు కిందే ప్రమాణస్వీకారం జరిగేది. అప్పట్లో ఒక క్లర్క్, ఒక అటెండర్ మాత్రమే పనిచేసే వారు. అప్పట్లో జాతరకు సుమారు 30 వేల మంది వచ్చేవారు. చాలా మంది భక్తులు జాతర సమయంలో స్వచ్ఛందంగా వచ్చి సేవలందించే వారు. టీడీపీ ప్రభుత్వంలో ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో దేవస్థానానికి రూ.4.50లక్షలు మంజూరు చేయించా.

రేగట్టె నర్సింహారెడ్డి, మాజీ చైర్మన్

● పంటలో తొలి కూరగాయలు ఆలయానికి ఇచ్చేవాళ్లం



నా చిన్నతనంలో చూసిన చెర్వుగట్టు ఆలయానికి ఈ రోజు చూస్తున్న చెర్వుగట్టుకు ఎంతో మార్పు ఉంది. 40 ఏళ్ల కిందట అప్పట్లో కేవలం చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం, గుమ్మళ్లబావి గ్రామస్థులు మాత్రమే వచ్చేవారు. జాతర సమయంలో కొంత దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వచ్చేవారు. మా బావి దగ్గర కూరగాయలు పండిస్తే తొలి కూరగాయలను స్వామివారికి సమర్పించే వాళ్లం. గేదె ఈనినా పాలను స్వామివారికి అయ్యవార్ల ద్వారా చేర్చే వాళ్లం. అప్పట్లో దుకాణాలు లేవు.

● పున్నపురాజు కమలమ్మ, చెర్వుగట్టు గ్రామస్థురాలు



కొన్నేళ్ల కిందట పార్వతీదేవాలయం ప్రధాన గుమ్మం వద్ద నేడు రాజగోపురం

చెరువుకు జలం.. గ్రామస్థుల మురిపెం

- 'ఆంధ్రజ్యోతి' కి గ్రామస్థుల కృతజ్ఞతలు
- చౌడంపల్లి చెర్వుకు చేరిన

బీ.వెల్లెంల రిజర్వాయర్ నీళ్లు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): చెంతనే రిజర్వాయర్ ఉన్నా,ఆ రిజర్వాయర్‌కు భూములు ఇచ్చినా తమ గ్రామచెరువుకు నీరందక ఆందోళనలో ఉన్న రైతుల మొహంలో చిరునవ్వులు పూచాయి. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చౌడంపల్లి చెరువుకు బీ వెల్లెంల రిజర్వాయర్ నుంచి నీటిని మళ్లించడంతో రైతుల్లో ఒక్కసారిగా ఆనందం తొణికిసలాడుతోంది. తమ గోడును వెలుగులోకి తెచ్చి, సమస్య పరిష్కారమయ్యేలా కృషి చేసిన 'ఆంధ్రజ్యోతి' దినపత్రికకు వారు కృతజ్ఞతలు తెలిపారు. చెరువులోకి రిజర్వాయర్ నీళ్లు వచ్చిన వేళ గ్రామ రైతుల కళ్లల్లో ఆనందభాష్పాలు రాలాయి. బీ.వెల్లెంల రిజర్వాయర్‌ను నీటితో నింపడంతో పరిసర గ్రామాలలో భూగర్భజలాలు పెరిగాయి. కానీ రిజర్వాయర్‌కు సమీపంలోని చౌడంపల్లి చెర్వుకు చుక్క నీరు చేరలేదు. ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులు ఆవేదన చెందారు. బోర్లు కూడా సరిగా పోయలేదు. చెర్వులోకి నీరు చేరకపోవడానికి గ్రామశివారులో భూగర్భ శిల అడ్డురావడమే కారణమని గుర్తించారు. ఈ సమస్యపై గ్రామానికి చెందిన యువకులు ఇచ్చిన సమాచారంతో సమస్యను వెలుగులోకి తెచ్చిన 'ఆంధ్రజ్యోతి' కథనం అధికారులను కదిలించింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు బీ.వెల్లెంల ప్రాజెక్టు అధికారులు చొరవ చూపారు. చెర్వులోకి నీరు చేరేందుకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రాజెక్టు కుడి కాల్వ డీపీ-1 నుంచి వరద కాల్వ ద్వారా చెరువుకు నీళ్లు చేరేలా కృషి చేశారు. దీంతో ఎట్టకేలకు బీ.వెల్లెంల రిజర్వాయర్ నుంచి చౌడంపల్లి చెర్వుకు ఈ నెల 2వ తేదీ నుంచి నీళ్లు చేరుతున్నాయి.



చెర్వుకు చేరుతున్న కృష్ణమ్మకు జలహారతి ఇస్తున్న గ్రామస్థులు

కథనంతో కదలిక



బీ.వెల్లెంల రిజర్వాయర్ నీటితో కళకళలాడుతూ పరిసర గ్రామాల్లోని బోర్లు, చెర్వులు, కుంటలు జలకళతో ఉన్నాయి. కానీ రిజర్వాయర్‌కు తలాపు కిందే చౌడంపల్లి గ్రామ చెర్వుకు నీరు రాకపోవడం ఆందోళన కలిగింది. నీరు రాకపోవడానికి భూగర్భంలోని శిల కారణమని తెలిసి ఆశ్చర్యపోయాం. సమస్యను పరిష్కరించాలని స్థానిక నాయకుల ద్వారా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి తీసుకెళ్లాం. అదే సమయంలో 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో వచ్చిన కథనం అందరినీ స్పందించేలా చేసింది. ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారుల చర్యలతో చెర్వుకు నీరు చేరడం సంతోషాన్నిచ్చింది. సమస్య పరిష్కారానికి సహకరించిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్, ఆంధ్రజ్యోతి దినపత్రికకు ధన్యవాదాలు.

దామెర ఉదయ్‌కుమార్, చౌడంపల్లి

'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు



మా గ్రామ ఊర చెర్వుకు బీ.వెల్లెంల రిజర్వాయర్ నీరు చేరని సమస్యను కథనంగా ప్రచురించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు. రైతుల గోడును ఏకరువు పెడుతూ ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించేలా వచ్చిన కథనంతో అధికారులు కదిలారు. శిల సమస్యకు ప్రత్యామ్నాయ మార్గం చూపి చెర్వులోకి కృష్ణానీళ్లు వచ్చేలా చేశారు. గ్రామస్థుల తరపున, ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు.

శాంతికుమార్, చౌడంపల్లి

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- గణపతి పూజతో ప్రారంభమైన ఉత్సవాలు



చెర్వుగట్టులో బ్రహ్మోత్సవ ప్రారంభపూజలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఇందిర దంపతులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఇందిర దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై గణపతి పూజలో కూర్చుని అఖండ దీపాన్ని వెలిగించి ఉత్సవాలను లాంచనంగా ప్రారంభించారు. యాజ్ఞీకుడు అల్లవరపు సుబ్రహ్మణ్యదీక్షితులు, శిష్యబృందం వేదుకల ప్రారంభోత్సవ వేదమంత్రోచ్ఛారణలు చేస్తుండగా స్వామి వారి బ్రహ్మోత్సవ ప్రాశస్త్యాన్ని ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ భక్తులకు వివరించారు. ఉత్సవాలను నిర్విఘ్నంగా పూర్తిచేసేందుకు ఉత్సవ నిర్వాహకులను యాజ్ఞీకులు కంకణధారులను చేశారు. సూర్య జయంతి రోజున ప్రారంభమయ్యే స్వామి వారి ఉత్సవాలు అత్యంత ప్రత్యేకత, ప్రాశస్త్యం ఉన్నవిగా శాస్త్రాలు చెబుతున్నాయని వివరించారు. మహామంటపంలో ఏర్పాటుచేసిన పూజా వేదికలో గణపతి పూజ, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, ప్రోక్షణ, దీక్షాధారణ, అఖండ దీపస్థాపనతో ఉత్సవ పూజలను ప్రారంభించారు. సాయంత్రం కలశారాధన, మత్స్యం గ్రహణంతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. స్వామి వారి ఉత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ అర్చక స్వాములు ధ్వజారోహణం చేశారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఉత్సవ అధికారి కృష్ణ, ఈవో సిరికొండ నవీన్‌కుమార్, ఏసీ భాస్కర్, ఆర్ఐ తరుణ్, కాంగ్రెస్, బీఆర్ఎస్‌నేతలు పాల్గొన్నారు.



భక్తుల కోసం కొండకింద ఏర్పాటు చేసిన షామియానాలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు రెండో రోజు నామినేషన్లు నిల్

నల్లగొండ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ-వరంగల్ - ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి రెండో రోజు మంగళవారం ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి సోమవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నియోజకవర్గం ఎన్నికకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కోసం నల్లగొండలోని కలెక్టరేట్‌లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటుచేశారు. ప్రతిరోజూ ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 8వ తేదీ, 9వ తేదీల్లో ప్రభుత్వం సెలవుదినం కావడంతో నామినేషన్లను స్వీకరించరు. మంగళవారం కావడంతో సెంటిమెంట్‌తో నామినేషన్లు దాఖలు చేయలేదని సమాచారం. ఇక నామినేషన్లకు 5, 6, 7, 10వ తేదీల్లో మాత్రమే నామినేషన్ వేయడానికి అవకాశం ఉంది.

నామినేషన్ కౌంటర్ 2వ రోజు

తేదీ	దాఖలైన నామినేషన్లు
3న	01
4న	0
మొత్తం	01

ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

నల్లగొండ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించారు. ప్రాక్టికల్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. సీసీ కెమెరాల మధ్య పరీక్షలు కొనసాగాయి. కొన్ని ప్రైవేట్ కళాశాలల్లో పనిచేయని కారణంగా ప్రాక్టికల్ పరీక్షలు మూచిరాతలుగా మారాయి అని కొందరూ విద్యార్థులు వాపోతున్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, కస్తూర్బా, మోడల్ స్కూల్, గురుకుల జూనియర్ కళాశాలల్లో పరీక్షలు సజావుగా సాగాయి. ఉదయం జరిగిన జనరల్ విభాగంలో మొత్తం 1,709మంది విద్యార్థులకు 1,667మంది హాజరు కాగా, 43మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,365మంది విద్యార్థులకు 1,153మంది హాజరు కాగా 212మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జనరల్ విభాగంలో జరిగిన పరీక్షకు 1,099మంది విద్యార్థులకు 1,082మంది హాజరయ్యారు. 17మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో మొత్తం 1,181మందికి 1101 మంది హాజరు కాగా, 80మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రాక్టికల్ పరీక్షల అబ్జర్వర్లు ఆయా పరీక్షా కేంద్రాలను తనిఖీచేశారు.

రెండో రోజూ 126 మంది గైరాజరు

భువనగిరి టౌన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల్లో రెండో రోజూ యాదాద్రిభువనగిరి జిల్లాలో 126మంది గైర్హాజరయ్యారు. జిల్లాలోని 42 పరీక్షా కేంద్రాల్లో 2,681మంది విద్యార్థులకు 2,555 మంది హాజరయ్యారు. జనరల్ ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 1,121 మందికిగాను 1,108 మంది హాజరు కాగా, 13 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ ప్రాక్టికల్స్‌కు 1,560 మందికి గాను 1,447 మంది హాజరు కాగా 113 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ నోడల్ అధికారి సీ రమణి తదితర అధికారులు పరీక్షా కేంద్రానలు తనిఖీ చేశారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి



వెంకటేష్(ఫైల్)

దేవరకొండ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలో అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి చెందాడు. సీఐ నర్సింహులు, ఎస్ఐ రమేష్‌లు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక భాగ్యలక్ష్మీకాలనీ శివారులో ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెంది ఉండగా స్థానికులు మంగళవారం ఉదయం గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లి పరిశీలించగా మృతుడు పట్టణానికి చెందిన ఉప్పునూతల వెంకటేష్(32)గా నిర్ధారించుకున్నారు. వెంకటేష్ తండ్రి కృష్ణయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాగా గతేడాది మృతి చెందాడు. తల్లి సావిత్రమ్మ, అన్న శ్రీకాంత్ ఉన్నారు. మృతుడు అవివాహితుడు. కొన్నేళ్లుగా మద్యానికి బానిసై జులాయిగా తిరుగుతు, దొంగతనాలకు పాల్పడేవాడు. అతడిపై దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో కేసులు ఉన్నట్లు సీఐ తెలిపారు. ఈ నెల 1న ఇంటి నుంచి బయటకు వెళ్లిన వెంకటేష్ ఇంటికి తిరిగిరాలేదు. కుమారుడు కనిపించడంలేదని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేద్దామని అనుకుంటుండగా మృతి చెంది కనిపించాడని తల్లి సావిత్రమ్మ తెలిపారు. కాగా వెంకటేష్ తండ్రి కృష్ణయ్యకు చందంపేట మండలం పెద్దమూలలో భూములు ఉన్నాయి. ఆస్తి కోసం ఎవరైనా హత్య చేశారా లేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వస్తే వివరాలు తెలుస్తాయన్నారు. వెంకటేష్ అన్న శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహులు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో యువకుడు దుర్మరణం

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి):యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజీగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం అందెపల్లి గ్రామానికి చెందిన ఇస్తారపు ఉదయ్‌కుమార్(25) రాకిటి రాజేశ్ స్నేహితులు. స్థానిక దివీస్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. మంగళవారం ద్విచక్రవాహనంపై యాదగిరిగుట్ట దైవదర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా అదుపుతప్పి పడిపోయాడు. తీవ్రగాయాలైన ఉదయ్‌కుమార్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. రాజేశ్‌కు స్వల్పగాయాలయ్యాయి. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భవనం పైనుంచి పడి నిర్మాణ కార్మికుడు...

చౌటుప్పల్ మండలకేంద్రంలో భవనం పైనుంచి పడి కార్మికుడు మృతి చెందాడు. ఎస్ఐ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా యుద్దనపూరి మండలం పున్నూరు గ్రామానికి చెందిన నాగభూషణం(43) చౌటుప్పల్ పట్టణకేంద్రంలో తాపీమేస్త్రీగా పనిచేస్తున్నాడు. సోమవారం కేపీఆర్ వెంచర్‌లోని ఓ భవన నిర్మాణంలో పని చేస్తుండగా నాల్గో అంతస్తు నుంచి అదుపుతప్పి పడిపోయాడు. తీవ్రగాయాలైన నాగభూషణంను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదగిరి తెలిపారు.

రాయిగిరి చెరువులో గుర్తుతెలియని మృతదేహం



భువనగిరి రూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి):యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ శివారులోని రాయిగిరి చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మంగళవారం మృతదేహం లభ్యమైంది. రూరల్ ఎస్‌హెచ్‌వో వీ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయిగిరి చెరువులో గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. రూరల్ ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది చెరువులోని గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని బయటకుతీశారు. మృతుడు దాదాపు 40ఏళ్ల వయసు కలిగి ఉన్నాడని ఎస్‌హెచ్‌వో తెలిపారు. మృతదేహాన్ని భువనగిరిలోని జిల్లా కేంద్ర ఆసుపత్రి మార్చురీకి తరలించామని, అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇంట్లో చోరీ: బంగారం, వెండి అపహరణ

హుజూర్‌నగర్ , ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని సోమవారం రాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. స్థానిక శ్రీమన్నారాయణకాలనీలో ముక్కా నాగేశ్వరరావు సోమవారం ఇంటికి తాళం వేసి శుభకార్యానికి వెళ్లి, మరుసటిరోజైన మంగళవారం వచ్చే సరికి ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించాడు. కాగా ఐదు తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.80వేల నగదును చోరీ అయినట్లు బాధితుడు తెలిపారు. సుమారు రూ.6 లక్షలకు పైగా సొత్తు చోరీకి గురైందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

కేటీఆర్ సభలో చోరీ నిందితులు పోలీసుల అదుపులో?

నల్లగొండ క్రైం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కేంద్రంలో జనవరి 28వ తేదీన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్షలో చేతివాటం ప్రదర్శించిన దొంగల్లో ప్రధాన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. రైతు దీక్షా ప్రాంగణాన్ని అంతర్రాష్ట్ర దొంగలు ముందస్తుగానే రెక్కీ నిర్వహించి సుమారు 11మంది బంగారు ఆభరణాలు చోరీ చేశారు. అదేరోజు మహారాష్ట్రకు చెందిన ఓ దొంగను అదుపులోకి తీసుకున్న టూటౌన్ పోలీసులు తమదైన శైలిలో విచారించి మిగతా వారి వివరాలను సేకరించారు. ఆ సమాచారం ఆధారంగా ప్రధాన నిందితుడితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ ముఠాలో ఉన్న మిగతా వ్యక్తుల కోసం రెండు ప్రత్యేక బృందాలు వేట కొనసాగిస్తున్నాయి. మరె రెండు రోజుల్లో ముఠా సభ్యులందరినీ అదుపులోకి తీసుకోనున్నట్లు సమాచారం.

ప్రాజెక్టుల పనులు ముమ్మరం


● అమెరికా నుంచి చెన్నైకి చేరిన టన్నెల్ బేరింగ్
● త్వరలో ప్రారంభంకానున్న సొరంగమార్గం పనులు
● డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టు పనుల్లో కదలిక



దేవరకొండ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గ్రామాలకు తాగు, సాగునీరు అందించే శ్రీశైలం సొరంగమార్గం, ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టు పనుల్లో మళ్లీ కదలిక వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డితోపాటు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టుల పనులపై దృష్టిసారించారు. ఆ మేరకు నిధులు కేటాయిస్తుండటంతో ప్రాజెక్టు పనుల్లో పురోగతి కనిపిస్తోంది.

రూ.1,925 కోట్ల అంచనా వ్యయంతో..

శ్రీశైలం సొరంగమార్గం పనులు 2007లో రూ.1,925కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించగా, మొత్తం 44.6కిలోమీటర్లు సొరంగం తవ్వాల్సి ఉంది. కాగా, ఇప్పటి వరకు 30.5కిలోమీటర్లమేర తవ్వకం పూర్తయింది. ఇన్‌లెట్, ఔట్‌లెట్ పనులు మరో 9.5కిలోమీటర్ల మేర తవ్వాల్సి ఉంది. టన్నెల్ తవ్వకాల్లో ప్రధానమైన బేరింగ్ యంత్రం మరమ్మతుకు గురవ్వడంతో చాలా కాలంగా పనులు నిలిచాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ పనులపై దృష్టిసారించి యంత్ర పరికరాలకు ఆర్డర్ ఇచ్చింది. దీంతో టన్నెల్ బేరింగ్ యంత్రం అమెరికా నుంచి చెన్నైకి చేరింది. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా మన్నెవారిపల్లికి చేరుకోవడానికి మరో నెల రోజులు పట్టవచ్చని అధికారులు చెబుతున్నారు. కాగా, శ్రీశైలం నుంచి చేపట్టిన ఇన్‌లెట్ పనుల ట్రయల్‌రన్ విజయవంతమైంది. గత మూడేళ్లుగా ఇన్‌లెట్‌లో వర్షపునీరు చేరుకోవడం, బురద రావడంతో పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు, ఇంజనీర్లు ఇక్కడ పనులను తిరిగి ప్రారంభించారు. శ్రీశైలం సమీపంలోని దోమలపెంట నుంచి టన్నెల్‌బేరింగ్ మిషన్ మరమ్మతు పనులు పూర్తయి ట్రయల్‌రన్‌పూర్తయింది. చిన్న, చిన్న మైనర్ పనులు పూర్తయిన తరువాత త్వరలో తవ్వకాలను చేపడుతామని అధికారులు చెబుతున్నారు. శ్రీశైలం సొరంగమార్గం పనులకు 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.1,925కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. కానీ ఏళ్లు గడుస్తుండడంతో ప్రాజెక్టు అంచనా వ్యయం గణనీయంగా పెరిగింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం శ్రీశైలం సొరంగ మార్గం పనులను పట్టించుకోలేదు. నిధుల కేటాయింపులో జాప్యం చేయడం, టన్నెల్ బేరింగ్‌మిషన్ తరచూ మరమ్మతులకు గురవుతుండడంతో ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ, శ్రీశైలం సొరంగ మార్గం అంచనా వ్యయం రూ.4,637కోట్లు ప్రభుత్వం కేటాయించి రెండున్నర ఏళ్లలో ప్రాజెక్టును పూర్తిచేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తోంది. శ్రీశైలం నుంచి ట్రయల్‌రన్ విజయవంతం కావడం, పనులు తిరిగి ప్రారంభంకావడం, దీనికితోడు అమెరికా నుంచి చెన్నైకి టన్నెల్ బేరింగ్ మిషన్ చేరుకోవడంతో టన్నెల్-1 పనులు కూడా ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.


శ్రీశైలం నుంచి సొరంగమార్గం పనులను పరిశీలిస్తున్న ఇంజనీర్లు, అధికారులు

ఎదుళ్ల నుంచి డిండి ప్రాజెక్టుకు నీరు

డిండి ఎత్తిపోతల పథకాన్ని 2015 జూన్‌లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.6,190 కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తిచేసి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ రైతులకు సాగునీరు అందిస్తామని, ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తామని నాడు కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ ఏళ్లు గడుస్తున్నా డిండి ఎత్తిపోతల పథకానికి ఎక్కడి నుంచి నీరు ఇస్తారో తేల్చలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు పలు పర్యాయాలు సమీక్షలు నిర్వహించి ఎదుళ్ల నుంచి డిండి ఎత్తిపోతలకు నీరు అందించేందుకు క్యాబినెట్‌లో తీర్మానం చేశారు. అంతేగాక రూ.1,862కోట్లతో పరిపాలనా అనుమతి ఇచ్చారు. ఇప్పటికే డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా గొట్టిముక్కల రిజర్వాయర్ 95శాతం, సింగరాజుపల్లి 90శాతం, శివన్నగూడెం 70శాతం, కిష్టరాయన్‌పల్లి 60శాతం, చింతపల్లి 50శాతం, ఇర్విన్ రిజర్వాయర్ పనులు 30శాతం పూర్తయ్యాయి. ఎదుళ్ల రిజర్వాయర్ నుంచి నీటి విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలపడం, రూ.1,862 కోట్లతో పరిపాలనా ఆమోదం ఇవ్వడంతో డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులకు మోక్షం వచ్చింది. త్వరలో టెండర్లు పిలిచి ప్రాజెక్టు పనులు చేపడుతామని ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతున్నారు.

నక్కలగండికి మోక్షం

నక్కలగండి రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులందరికీ ప్రభుత్వం పరిహారం, పునరావాసం కల్పించింది. నక్కలగండి, మోత్యతండాలో ఇళ్లు, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జనవరి 31న దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమణారెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ సత్యనారాయణ, ఏఎమ్మార్పీ డీఈ చక్రపాణి రూ.5.97కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. దీంతో నక్కలగండి, మోత్యతండా నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం దక్కడంతోపాటు ఇళ్లు కోల్పోతున్నవారికి పునరావాసం కల్పించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. నక్కలగండి రిజర్వాయర్‌లో ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులందరికీ చింతపల్లి మండలం నసర్లపల్లిలో 10 ఎకరాల్లో ఇల్లు నిర్మించి పునరావాసం కల్పిస్తామని అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు నక్కలగండి రిజర్వాయర్‌లో భూములు, ఇళ్లు కోల్పోతున్న నార్లపాడు, కేశ్యతండా నిర్వాసితులకు కూడా నాగర్‌కర్నూల్ జిల్లాలో పునరావాసం కల్పిస్తున్నారు. ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణ, పునరావాస ప్రక్రియ వేగవంతంగా పూర్తికావడంతో పనులకు మోక్షం వచ్చింది.

సొరంగం పనులు త్వరలో ప్రారంభిస్తాం



శ్రీశైలం సొరంగమార్గం పనులు శ్రీశైలం నుంచి ట్రయల్‌రన్ చేపట్టాం. చిన్న, చిన్న మరమ్మతులు చేపట్టిన అనంతరం త్వరలో తవ్వకాలు మళ్లీ ప్రారంభిస్తాం. మన్నెవారిపల్లి వద్ద టన్నెల్-1 పనులు ఈనెల ఖరులో ప్రారంభమవుతాయి. ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించింది.

సత్యనారాయణ, ఏఎమ్మార్పీ ఈఈ

చిక్కరు.. దొరకరు!

(5వపేజీ తరువాయి)

చెప్పి తప్పించుకుంటున్నట్టు తెలుస్తోంది. జిల్లాలో 12వేల ఎకరాల్లో మిర్చి సాగవుతోంది. ఉమ్మడి జిల్లాలో ఏళ్లుగా బత్తాయి మార్కెట్‌తోపాటు జ్యూస్‌ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని పార్టీలు హామీలు ఇస్తున్నా అమలుకు నోచడం లేదు.

మొక్కల నాణ్యతపై రైతులకు అనుమానాలు

బత్తాయి, నిమ్మ మొక్కలతో పాటు ఆయిల్‌పామ్ మొక్కల నాణ్యతపై రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉద్యానశాఖ అధికారుల సూచనల మేరకే చాలా మంది రైతులు గతంలో ఏపీలోని ప్రాంతాల నుంచి తెచ్చి నాటినా, బత్తాయి దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. దీంతో పలు చోట్ల చెట్లను తొలగించి వరి పొలాలను సేద్యం చేశారు. కాయ రాకుండా చెట్లు పచ్చగా ఉండటం తప్ప ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో రైతులు నష్టపోయారు. దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లిలోని రిసెర్చ్ సెంటర్ నిరుపయోగంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి మహారాష్ట్రంలోని నాగపూర్‌లో ఉన్న రిసెర్చ్ సెంటర్‌కు కొండమల్లేపల్లిలో ఉన్న కేంద్రానికి అనుసంధానం చేసి అధ్యయనం చేయాలని ప్రతిపాదనలు ఉన్నా ఆచరణ సాధ్యం కావడం లేదు. కొండమల్లేపల్లిలోని కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉద్యాన పరిశోధన స్థానాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ 10ఎకరాలను ప్రత్యేకంగా మహారాష్ట్రలోని నాగాపూర్ పరిశోధన కేంద్రం, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యానశాఖకు అప్పగించాలని ప్రభుత్వం యోచించినా అది అమలుకాలేదు. దీంతో ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. కొన్ని నెలల క్రితం తిప్పర్తి, గుర్రంపోడుతో పాటు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు మండలాల రైతులు తిరుపతిలోని రిసెర్చ్ సెంటర్ నుంచి కొనుగోలు చేసిన బత్తాయి మొక్కలు తీసుకువచ్చి నాటారు. అవి పెద్దగా ఎదిగినా దిగుబడి రావడం లేదని రైతులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై నాగపూర్‌లోని రీసెర్చ్ సెంటర్‌కు లేఖరాసినా, ఎలాంటి స్పందన రాలేదని తెలిసింది.

రైతులకు అందుబాటులో అధికారులు



ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఉద్యాన రైతులకు అందించడంతో పా టు వారికి అధికారులు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం. ఉద్యోగుల కొరత ఉన్న మాట వాస్తవమే. అయితే పోస్టుల మంజూరు కోసం ఇప్పటికే ప్రభుత్వానికి గతంలోనే నివేదిక ఇచ్చాం. త్వరలోనే కొత్త పోస్టులు మంజూరు కానున్నాయి. కొండమల్లేపల్లిలోని రీసెర్చ్ సెంటర్‌కు, మహారాష్ట్ర నాగాపూర్‌లోని రిసెర్చ్ సెంటర్‌కు అనుసంధానం చేయడం ద్వారా పండ్ల తోటల రైతులకు మరింత విస్తృతంగా సేవలు దక్కనున్నాయి.

వీవీఎస్.సాయిబాబా, హార్టికల్చర్, సెరీకల్చర్ అధికారి, నల్లగొండ

బుద్ధవనంలో త్రిపీఠక సత్‌ధర్మ సజ్జయనం

● ఈ నెల 7న త్రిపీఠక పఠనోత్సవం

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో 274 ఎకరాల్లో నిర్మించిన బుద్ధవనంలో దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా ఈ నెల 7న త్రిపీఠక పఠనం నిర్వహించనున్నట్లు బుద్ధవనం అధికారులు మంగళవారం తెలిపారు. మహాబోధి సొసైటీ సికింద్రాబాద్, అంతర్జాతీయ త్రిపీఠక సంగాయానా మండలి సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమంకోసం బుద్ధవనంలో శిల్పాలకు రంగులద్ది అందంగా ముస్తాబు చేస్తున్నారు. బుద్ధవనంలో ఉన్న జాతక వనం, స్థూప వనం, చరిత వనం, ధ్యాన వనం, మహాస్థూపాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతూ రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. లైఫ్ ఆఫ్ బుద్ధ, ధర్మ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దక్షిణ భారత దేశంలో మొదటిసారిగా సాగర్ బుద్ధవనంలో, అదేరీతిలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశ విదేశాలకు చెందిన సుమారు 200 మంది బౌద్ధ భిక్షువులు, బౌద్ధ అభిమానులు త్రిపీఠక పఠనం కార్యక్రమానికి హాజరవుతున్నట్లు అధికారులు వివరించారు. 7న త్రిపీఠక పఠనం, 8న జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండను సందర్శిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రాష్ట్ర పర్యాటక శాఖ, పర్యాటక అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తోంది. కార్యక్రమంలో పాల్గొనకునేవారు చేతన్ కుమార్ సెల్:7207072510ను సంప్రదించాలన్నారు.

శ్రీ సూర్య నారాయణ


యాదగిరిగుట్టలో ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానంలో మంగళవారం రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా ఆలయాన్ని వివిధ పుష్పాలు, మామిడి తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు. స్వామివారిని పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలు, వజ్రవైఢూర్యాలు, వివిధ పుష్పమాలికలతో దివ్య మనోహరంగా అలంకరించారు. ఉదయం తిరువీధిలో సూర్యప్రభ వాహనంపై స్వామిఅమ్మవారలు విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తూర్పు రాజగోపురం వద్ద ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేసి చతుర్వేద పారాయణాలు పఠించగా రథసప్తమి విశిష్టతను వివరించారు. సాయంత్రం స్వామి అమ్మవారలను స్వర్ణరథంపై ఆలయ అంతఃప్రాకారంలో వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు. ఆలయ ప్రధానార్చకులు నల్లంథిఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు వేడుకల విశిష్టతను భక్తులకు వివరించారు. వేడుకల్లో ఆలయ ఈవో భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవో ప్రతాప నవీన్‌కుమారశర్మ, పర్యవేక్షకులు డి.రామరావునాయక్, నాగుల మహేష్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు

స్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనరసింహుడికి నిత్య కల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపై విష్ణు పుష్కరిణి వద్ద ఆంజనేయస్వామికి ఆలయంలో వేదమంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం చేసిన అర్చకులు తమలపాకులు, సింధూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ దళార్చనలు నిర్వహించి హారతి ఇచ్చారు. ప్రధానాలయంలో స్వయంభువులను సుప్రభాత సేవలతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు, ముఖమండపంలో సుదర్శన నారసింహహోమం, నిత్య తిరుకల్యాణపర్వాలను పాంచారాత్రగమశాస్త్రరీతిలో నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి ముఖ మండపంలోని స్ఫటికమూర్తులకు నిత్య పూజలు, నిత్య రుద్రహవనం శైవాగమన పద్ధతిలో కొనసాగాయి. పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి ఆకుపూజ చేపట్టారు.

సూర్యనారాయణస్వామి క్షేత్రంలో..

అర్వపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామ సమీపంలో అఖండ జ్యోతి స్వరూప శ్రీసూర్యనారాయణ స్వామి క్షేత్రంలో రథసప్తమి కార్యక్రమం మంగళవారం వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ప్రత్యేకపూజలు చేశారు. స్వామి వారి పాదాలను సూర్యకిరణాలు తాకడంతో భక్తులు పరవశించిపోయారు. సూర్యనారాయణ స్వామి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. మధ్యాహ్నం నాలుగువేల మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో సౌర అరాధకులు జనార్దనస్వామి, నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, గుడిపాటి కిరణ్, గుండా ప్రభాకర్, జైపాల్‌రెడ్డి, యాదగిరి, ఇంద్రారెడ్డి, అర్చకులు బీంపాండే, అంకిత్‌పాండే, శ్రీరాంపాండే పాల్గొన్నారు.


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

కృష్ణానది తీరంలో..

అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలంలోని కృష్ణా నది శివారులోగల బౌద్ధమ దేవాలయాల్లో మంగళవారం రథసప్తమి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మిని ఛాయా ఉషా సమేత సూర్యనారాయణస్వామి వారి కల్యాణోత్సవాన్ని అర్చకులు వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి యడవెల్లి రఘురామశర్మ, పద్మశెట్టి కోటేశ్వర్‌రావులక్ష్మి, కూరాకుల శ్రీనివాస్‌రావుసుజాత, కూరాకుల చినరామయ్యమంగమ్మ, దుర్గంపూడి నారాయణరెడ్డి పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకారంలో సూర్యనారాయణస్వామి

పాతగుట్టలో రెండో రోజు అధ్యయనోత్సవాలు


పాతగుట్ట లక్ష్మీనర్సింహ స్వామివారి తిరువీధి సేవ

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట ఆలయానికి అనుబంధంగా కొనసాగుతున్న పాతగుట్ట లక్ష్మీ నరసింహస్వామివారి ఆలయంలో రెండో రోజు మంగళవారం అధ్యయనోత్సవాలు వైభవంగా కొనసాగాయి. ప్రధానార్చకులు నల్లంథిఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు బృందం పొరపాట్లు సేవ, తిరుమంజనం, దివ్య ప్రబంధ సేవాకాలం పాంచరాత్రాగమరీతిలో వేడుకలను చేపట్టారు. సాయంత్రం పొరప్పాట్లు సేవ, దివ్య ప్రబంధ సేవాకాలం పారాయణీకులు వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవారలను పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో దివ్య మనోహరంగా అలంకరించి ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు. వేడుకల్లో ఈవో భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవో దూశెట్టి క్రిష్ణ, ఉప ప్రధానార్చకులు కొడకండ్ల మాధవచార్యులు, భట్టర్ సురేంద్రచార్యులు, పర్యవేక్షకుడు శంకర్‌నాయక్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వెల్డింగ్‌చేసి.. నీటిని మళ్లించి

ఆత్మకూర్(ఎస్), ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలంలో ఎస్సారెస్పీ మెయిన్ కాల్వకు నీరు వెళ్లకుండా గుర్తు తెలియని వ్యక్తులు గేట్‌లకు వెల్డింగ్ చేశారు. ఈ ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే పెన్‌పహాడ్ మండలానికి నాలుగు రోజులు నీరు రావడంలేదు. దీంతో రైతులు సమస్యను వెతుకుతుండగా.. మండలంలోని కోటినాయక్ తండా వద్ద ఎస్సారెస్పీ మెయిన్ కాల్వ నుంచి 36 కాల్వకు నీరు వెళ్లే గేట్ వద్ద మెయిన్ కాల్వకు నీరు వెళ్లకుండా గేట్‌లకు వెల్డింగ్ చేసి ఉంది. విషయాన్ని అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో పెన్‌పహాడ్ రైతులు రంగంలోకి దిగి వెల్డింగ్‌లను తొలగించి నీటిని తమ మండలానికి మళ్లించారు.


కాల్వకు గేట్‌కు వెల్డింగ్ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

నెట్‌బాల్ పోటీలకు సాగర్ యువకులు



నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన యువకులు

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఒలింపిక్స్ నెట్‌బాల్ 38వ నేషనల్ గేమ్స్‌కు సాగర్ యువకులు ఎంపికైనట్లు నల్లగొండ జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ కిరణ్ కుమార్ మంగళవారం తెలిపారు. సాగర్‌కు చెందిన సంపత్ నాయుడు, ధనుష్, వెంకట్‌నాయక్‌లు నేషనల్ నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. గత రెండు వారాలుగా మహబూబ్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన క్యాంపులో పాల్గొని ప్రతిభ కనబరిచి ఇండియన్ ఒలింపిక్స్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 6నుంచి 15వ తేదీ వరకు ఉత్తరాఖాండ్‌లో జరిగే నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్)లో వీరు పాల్గొంటారని తెలిపారు.

నల్లమల సఫారీ ట్రిప్పు

మూడు నెలలకే మూత

● గత ఏడాది జనవరి 26న ట్రిప్పు ప్రారంభం ● పర్యాటకులు ఆసక్తి చూపడం లేదన్న అధికారులు


సాగర్ అర్బన్ పార్కులో వ్యూ పాయింట్

నాగార్జునసాగర్, ఫిబ్రవరి3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రం.. నాగార్జునసాగర్‌కు వచ్చే పర్యాటకులకు మరింత ఆహ్లాదాన్ని పంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నల్లమల అటవీ ప్రాంతంలో అర్బన్ పార్కును ఏర్పాటుచేసి సఫారీ ట్రిప్పును ప్రారంభించారు. ఈ సఫారీ ట్రిప్పు మూణ్నాళ్ల ముచ్చటగా మారిందన్న విమర్శలున్నాయి. ప్రారంభించిన మూడు నెలలకే అటవీ శాఖ అధికారులు పర్యాటకుల అనుమతిని నిలిపివేశారు. సాగర్ అటవీ శాఖ డివిజన్ పరిధిలో సమ్మక్క-సారక్క ఆలయం వద్ద 100 హెక్టార్లలో (240 ఎకరాల్లో) రూ.1.25 కోట్లతో 2019లో అర్బన్ పార్కు ఏర్పాటుకు శంకుస్థాపనచేశారు. నాలుగేళ్ల తర్వాత 2023లో అర్బన్ పార్కు పనులు పూర్తయ్యాయి. ఈ అర్బన్ పార్కులో మియావాకీ ఫారెస్ట్, రోడ్లు, వ్యూ పాయింట్, సాసర్ పెట్స్, చెక్ డ్యాంలు, పట్టి కట్టలు ఏర్పాటుచేసి పర్యాటకులకు, ప్రకృతి ప్రేమికులకు అర్బన్ పార్కును అందుబాటులోకి తేవాలనుకున్నారు. అదేవిధంగా నల్లమల అటవీ ప్రాంతంలో సఫారీ ట్రిప్పులు నడపాలని అటవీ శాఖ నిర్ణయించింది. దీంతో గతేడాది జనవరి 26న రూ.15లక్షలతో సఫారీ వాహనాన్ని కొనుగోలుచేసి ప్రారంభించారు. కానీ సాగర్ వద్ద ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో చూడదగిన వన్య ప్రాణులు లేపోవడంతో పర్యాటకులు సఫారీ ట్రిప్పుకు ఆసక్తి చూపలేదు. దీంతో హైదరాబాద్ జూపార్కునుంచి 50 జింకలను తీసుకొచ్చి అర్బన్ పార్కులో వదిలారు. కానీ వాటికి ఇక్కడ సరిపడా మేత, నీళ్లు లేకపోవడంతో జనావాసాల్లోకి వచ్చాయి. దీంతో కొన్ని జింకలు వీధి కుక్కల దాడిలో మృతిచెందాయి. అందులో సగానికి పైగా జింకలు మృతి చెంది ఉండవచ్చునని ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులు ఆరోపిస్తున్నారు.

సఫారీలో వ్యూ పాయింట్‌కు రూ.1000, అడవిలో రూ.1500 టికెట్

సాగర్ అర్బన్ పార్కులో రూ.15లక్షలతో ఏర్పాటు చేసిన సఫారీ ట్రిప్పులో ప్రయాణించడానికి ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్న వ్యూ పాయింట్ వరకు రూ.1000, అడవిలో 12 కిలో మీటర్లు ప్రయాణించడానికి రూ.1500గా టికెట్ ధరలు నిర్ణయించారు. సఫారీ వాహనంలో ఒకేసారి ఎనిమిది మంది పర్యాటకులు ప్రయాణం చేసే వీలుంది. ఈ ట్రిప్పులను ప్రతీరోజు ఉదయం 6 గంట లనుంచి 10 గంటల వరకు, మళ్లీ సాయంత్రం నాలుగు గంటల నుంచి 6:30 గంటల వరకు నడపాలని అటవీ శాఖ అధికారులు నిర్ణయించారు.

పర్యాటకులు ఆసక్తి చూపడం లేదు

నాగార్జునసాగర్ సమ్మక్క-సారక్క ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అర్బన్ పార్కులో నల్లమల అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సఫారీ ట్రిప్పులో తిరగడానికి పర్యాటకులు ఆసక్తి చూపడం లేదు. సాగర్ ప్రాజెక్టుకు వరద వచ్చినప్పుడే హైదరాబాద్‌నుంచి వచ్చే పర్యాటకులు అడపాదడపా సఫారీ ట్రిప్పులో తిరిగేవారు. సఫారీకి కనీసం డ్రైవర్ కూడా లేదు. అటవీ శాఖ సిబ్బందిలో ఒకరిని డ్రైవర్‌గా తాత్కాలికంగా ఏర్పాటు చేసి సఫారీ నడిపాం. ప్రస్తుతం సఫారీ వాహనం అటవీ శాఖ కార్యాలయంలోనే ఉంది.

సంగీత, ఎఫ్‌డీవో, నాగార్జున సాగర్ డివిజన్

వేతనాలు అందక వెతలు

● పశువైద్య సంచార వాహన సిబ్బందికి నాలుగు నెలలుగా అందని వేతనాలు

పబ్లిక్ డిమాండ్ PUBLIC DEMAND

శాలిగౌరారం, జనవరి 29(ఆంధ్రజ్యోతి): నాలుగు నెలలుగా వేతనాలు అందక పశు వైద్య వాహనాల ఉద్యోగులు అవస్థలు పడుతున్నారు. పశువులకు మెరుగైన సేవలు, పాడి సంపద పెంపొందించడం 2017సంవత్సరం సెప్టెంబరులో రాష్ట్ర వ్యాప్తంగా 1962 సంచార వైద్యశాల పేరుతో 100సంచార వైద్యసేవల అంబులెన్స్‌లను ప్రారంభించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒక వాహనం ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడిపరిశ్రమ అభివృద్ధి, మూగ జీవాలకు సిబ్బంది చికిత్స అందిస్తున్నారు. పశుఆరోగ్య వాహనంలో ఒక వెటర్నరీ డాక్టర్, పారావెట్, డ్రైవర్ అటెండర్ పనిచేస్తున్నారు. నాలుగు నెలలుగా వేతనాలు రావ డం లేదని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. సకాలంలో వేత నాలు రాక ఇబ్బందులు పడుతూ కుటుంబ పోషణ కష్టంగా మారిందని వాపోతున్నారు.

ఆదమరిస్తే అంతే..



నాంపల్లి మండలంలోని వడ్డెపల్లి గ్రామం నుంచి తుంగపాడు వెళ్లే మార్గం మధ్యలో రోడ్డు మధ్యలో పెద్ద గుంత ఏర్పడింది. రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వాహనదారులు వాపోతున్నారు. ● ఆంధ్రజ్యోతి, నాంపల్లి

సర్వర్ సమస్యలు.. రిజిస్ట్రేషన్‌కు తిప్పలు

● పది రోజులుగా ధరణి పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు ● తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న భూ క్రయ, విక్రయదారులు

కేతేపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ధరణి యాప్‌ను భూమాతగా మార్చుతున్న నేపథ్యంలో సాంకేతిక సమస్యలతో సర్వర్ పూర్తిస్థాయిలో పనిచేయక వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పదిరోజుల నుంచి మందకొడిగా సాగుతోంది. భూముల రిజిస్ట్రేషన్లకు మీసేవా కేంద్రాల్లో స్లాట్‌లు మాత్రం ఎలా ంటి అవాంత రాలు లేకుండా బుక్ అవుతున్నా తహసీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఇబ్బందికరంగా మారింది. దీంతో భూముల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న కొనుగోలుదారులు రోజుల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన వస్తోంది. గత నెలలో అడపాదడపా సర్వర్ అందుబాటులో ఉండడంతో కొంత మేర రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాగేది. కానీ జనవరి 28నుంచి సర్వర్ అందుబాటులోకి రాకపోవడంతో ధరణి లాగిన్ కావడం లేదు. దీంతో గత నెల 28నుంచి దాదాపు 25స్లాట్‌లు రిజిస్ట్రేషన్ కోసం పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో గత శనివారం ఉదయం రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చిన ఏడుగురిలో సాయంత్రానికి ఒక్కరి మాత్రమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయింది. సోమవారం మరో నలుగురికి రిజిస్ట్రేషన్ జరిగింది. మంగళవారం ఉదయం నుంచి ధరణి వెబ్‌సైట్ లాగిన్ అందుబాటులోకి రాకపోవడంతో పది మందికిపైగా క్రయవిక్రయదారులు సాయ ంత్రం వరకు తహసీల్దార్ కార్యాలయం వద్ద వేచి ఉన్నారు. సాయంత్రం 4గంటల ప్రాంతంలో లాగిన్ అం దుబాటులోకి రావడంతో ఒకరొద్దరి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేశారు. మిగిలిన దాదాపు 20స్లాట్‌లు అలాగే పెండింగ్‌లో ఉన్నాయి. 10రోజులకు పైగా ఇదేతంతు కొనసాగుతోంది. ఈ క్రమంలో వారం రోజులుగా రిజిస్ట్రేషన్ కోసం తహసీల్దార్ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్న పలువురు బాధితులు గత శనివారం తహసీల్దార్ ఎన్. మధుసూదన్‌రెడ్డిని కలిసి తమగోడు వెళ్లబోసుకున్నారు. పది రోజుల క్రితం స్లాట్ బుక్ చేసుకున్నా ఇప్పటికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాలేదని వాపోయారు. భూమి రిజిస్ట్రేషన్‌కు తమ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు సెలవులు పెట్టి, పనులు మానుకుని దూరప్రాంతాల నుంచి నిత్యం వచ్చి వెళుతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సర్వర్ పని చేయనప్పుడు స్లాట్‌బుకింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటే తమకు ఈ తిప్పలు ఉండవని వారు తహసీల్దార్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి వారితో మాట్లాడుతూ ధరణి నుంచి భూమాతకు మారుతున్న నేపథ్యంలో వారం, పది రోజుల నుంచి ధరణి సర్వర్‌లో సాంకేతిక సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ సమస్య జిల్లా వ్యాప్తంగా నెలకొందన్నారు. దీంతో ఒక్కో స్లాట్ రిజిస్ట్రేషన్‌కు ఆపరేటర్ రోజంతా కంప్యూటర్ వద్దనే వేచి ఉండాల్సి వస్తుందన్నారు. సర్వర్ పని చేయడం ప్రారంభమైతే సత్వర రిజిస్ట్రేషన్‌లకు మార్గం సుగమమవుతుందని సర్వర్ అందుబాటులోకి రాగానే అందరికీ రిజిస్ట్రేషన్‌లు జరుగుతాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని వారికి నచ్చజెప్పారు.



భూమి రిజిస్ట్రేషన్ కోసం వేచి ఉన్న భూ క్రయ, విక్రయదారులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

● బొక్క పురుషోత్తం, ఏవో



మండలంలో యాసంగి వరి, సాగు ప్రస్తుతం ఎలాంటి తెగుళ్ళు ఉన్నాయి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయాధికారి బొక్క పురుషోత్తం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు పలు సూచనలు చేశారు.

● కేతేపల్లి, -(ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి: ప్రస్తుత యాసంగి సీజన్‌లో మండల వ్యాప్తంగా ఎన్ని ఎకరాల్లో వరి పంట సాగు అయింది?

ఏవో: మండలంలోని 16 గ్రామాలలో యాసంగి సీజన్‌లో 21వేల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేశారు.

ఆంధ్రజ్యోతి: సన్నరకాలు ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు?

ఏవో: సుమారు వెయ్యి ఎకరాల్లో రైతులు సన్నరకాలు సాగు చేశారు.

ఆంధ్రజ్యోతి: మండలంలో రైతులకు సరిపడ యూరియా అందుతుందా?

ఏవో: ప్రస్తుతం రైతుల అవసరాలకు సరిపడ యూరియా అందుబాటులో ఉంది.

ఆంధ్రజ్యోతి: యాసంగి వరిలో ప్రస్తుతం ఎలాంటి తెగుళ్ళు ఉన్నాయి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలేంటి?

ఏవో: యాసంగిలో సాగు చేసిన వరి పంటలో ప్రస్తుతం కాండం తొలుచు పురుగు ఉధృతి కన్పిస్తోంది. దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరిడ్ మందు వాడితే ప్రయోజనకరంగా ఉంటుంది.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషిచేయాలి



కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

శాలిగౌరారం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పార్టీ బలోపేతానికి బీఆర్ఎస్ కార్యకర్తలు కృషిచేయాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కోరారు. మండలంలోని పెర్కకొండారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మాచర్ల రాజు, పగిడిమర్రి వెంకన్న, మేడిపల్లి శ్రీను, శీలం రమేష్, వంగూరి లక్ష్మీనారాయణ తదితరులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలు, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైనందుకు నిరసనగా తాము బీఆర్ఎస్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టా వెంకటరెడ్డి, దుబ్బ వెంకన్న, మాచర్ల అంజయ్య, నూక జానయ్య, యామగాని వెంకన్న, దేవరకొండ వెంకన్న తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నేరేళ్లపల్లి గ్రామస్థులు

నాంపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని నేరేళ్లపల్లి గ్రామంలో నేటి నుంచి నిర్వహించే నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని మాజీ సర్పంచ్ సయ్యద్ గఫార్ ఎమ్మెల్యేను కోరారు. అధిక నిధులు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె. అస్సేన్, వీరమళ్ల శ్రీనివాస్, ఎడ్ల శ్రీశైలం, జేరుపోతుల శ్రీధర్, ఎరుకల నాగరాజు, కొండేటి లక్ష్మణ్, ఏర్పుల శ్రీశైలం, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ కార్నివాల్‌లో విద్యార్థిని ప్రతిభ



బహుమతి అందుకుంటున్న సౌమ్య

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): చిగురు-2025 పేరిట నల్లగొండలో యూత్ ఫర్ సేవా సంస్థ నిర్వహించిన చిల్డ్రన్స్ కార్నివాల్‌లో మండలంలోని బీ.వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని దాసోజ సౌమ్య ప్రథమ స్థానంలో నిలిచింది. వివిధ అంశాలకు సంబంధించి విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు చిగురు-2025 పేరిట నిర్వహించిన చిల్డ్రన్స్ కార్నివాల్‌కు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపిక చేసిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు. దాసోజు సౌమ్య యోగాలో అద్భుత భంగిమలలతో అబ్బురపర్చి ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా షో యువర్ టాలెంట్ అంశంలో వ్యక్తిగత సృజనాత్మకత కింద గీతాపారాయణం చేసి ప్రత్యేక బహుమతిని అందుకుంది. సౌమ్యను ఉపాధ్యాయులు అభినందించారు.

మంద కృష్ణమాదిగను కలిసిన నాయకులు



మంద కృష్ణమాదిగను సన్మానిస్తున్న నాయకులు

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించినందున మండలానికి చెందిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు హైదరాబాద్‌లో మంగళవారం ఆయనను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్ జేఏసీ అధ్యక్షుడు రుద్రవరం లింగస్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్, చేకూరి గణేష్, కొమ్ము సంజీం, ఎర్రోళ్ళ భూపాల్, బోయ ప్రవీణ్, బుష్పాక గణేష్, ఏర్పుల దామోదర్, మాచర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడిగా యాదగిరి



నల్లగొండ క్రైం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): భార తీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) జిల్లా అధ్యక్షుడిగా కుర్మిళ్ల యాదగిరి ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర సంఘటన మంత్రి రామోహన్ జీ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కార్యదర్శిగా అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, హరీష్, వెంకటేశ్వర్లు, రాజీవ్, సంయుక్త కార్యదర్శులుగా వెంకటేష్ నాయక్, లింగాల వెంకన్న, మురళీధర్‌రెడ్డి, మండల మహేష్, యాదయ్య, కోశాధికారిగా వెంకట్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బీఎంఎస్ అనుబంధ సంస్థలు డీఎంఆర్‌కేఎస్, మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్ అసోసియేషన్, పోస్టల్, ఆటో యూనియన్, ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్స్ అసోసియేషన్, మెడికల్ కాలేజీ ఒప్పంద ఉద్యోగులు పాల్గొన్నారు.

'కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి'

నల్లగొండరూరల్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఇన్సూరెన్స్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడుల నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఐసీఈయూ ప్రెసిడెంట్ పోలే లింగయ్య అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఎల్ఐసీ రెండో బ్యాంచ్ ఉద్యోగులు భోజన విరామ సమయంలో బ్రాంచి అవరణలో ఎల్ఐసీ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోహించే విధంగా చేస్తున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి వేముల శ్రీనివాస్, క్రాంతికుమార్, రమేష్, కే సత్యనారాయణ, రామయ్య, శ్రీకాంత్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

ప్రజారంజకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్



శాలిగౌరారంలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కేతేపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకమైనదని బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మంగళవారం ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలను ఆదుకునే బడ్జెట్‌ను అమలులోకి తేవడం బీజేపీకే సాధ్యమయ్యిందన్నారు. బడ్జెట్ రూపకల్పనలో ప్రధాని మోదీ చూపిన చొరవ అమోఘమైనదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. సాయన్న, ఎ. అనితాగౌడ్, టి. నర్సింహ్మాచారి, కె. వెంకటేశ్వర్లు, ఎస్. విజయలక్ష్మి, జి. వేణుగోపాల్‌రెడ్డి, వి. నాగయ్య, వి. సౌడయ్య, టి. అఖిల్, టి. శైలజ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను హర్షిస్తూ శాలిగౌరారం మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ప్రజలకు, మధ్యతరగతి రైతులకు, చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు బడ్జెట్ ఉపయోగకంగా ఉందని పార్టీ మండలశాఖ అధ్యక్షుడు తోట వినోద్ కుమార్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్, సీనియర్ నాయకులు మాదగోని కృష్ణయ్య, తోట యాదగిరి, షేక్ సయ్యద్, చాడ శ్యాంసుందర్ రెడ్డి, బోడ రాజు, చిప్పలపల్లి అంజయ్య, ఆకుల రవి, బండారు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథ సప్తమి వేడుకలు



ఆకారం సూర్య దేవాలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

శాలిగౌరారం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆకారం గ్రామంలో సూర్య దేవాలయంలో దేవాలయ పరిరక్షణ కమిటీ, దాతల ఆధ్వర్యంలో రథ సప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలతో పాటు హోమం, అభిషేకాలు వేద మంత్రాలతో కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి-మంజుల దంపతులు, మాజీ ఎంపీటీసీ వలిశెట్టి ఇందిర-సైదులు, వల్లాల మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అహ్మద్, బండపెల్లి కొమరయ్యగౌడ్, చామల జైపాల్‌రెడ్డి, పురోహితులు వావిలాల రామలింగయ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి ఇవ్వకుంటే డప్పును అవమానించినట్టే



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఈ నెల 7న మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగల సాంస్కృతిక ప్రదర్శనకు అనుమతి ఇవ్వకుంటే మాదిగ జాతిని ఆ జాతికి సాంస్కృతిక సంపదైన 'డప్పు'ను ప్రభుత్వం అవమానించినట్టేనని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లిలోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డప్పు అనేది చారిత్రకంగా ఓ ప్రచార మాధ్యమమని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పుమేరకు రిజర్వేషన్ వర్గీకరణ చేయాలనే డిమాండ్‌తో తలపెట్టిన లక్ష డప్పులు.. వేయి గొంతుల కార్యక్రమానికి అనుమతి ఇవ్వకపోతే మాదిగల దృష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం దోషిగా నిలబడటం ఖాయమన్నారు. మాదిగ రిజర్వేషన్ వర్గీకరణకు బీఆర్ఎస్ అనుకూలమని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీమంత్రి కేటీఆర్ ఎపుడో స్పష్టం చేశారని గుర్తుచేశారు. లక్ష డప్పులు...వేయి గొంతులు కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని లేని పక్షంలో తదుపరి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు చిరుమర్తి యాదయ్య, జిట్ట బొందయ్య, కూరెళ్ల లింగస్వామి, బాషపాక రవికుమార్, వడ్డేపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

కేతేపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ వెంకులు అన్నారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి మంగళవారం కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం చేశారు. కేంద్ర బడ్జెట్ పెత్తందారులు, వ్యాపార వేత్తలకు అనుగుణంగా ఉందన్నారు. ఈ బడ్జెట్‌తో పేదలు, మధ్య తరగతి ప్రజలు, వేతన కార్మికులకు ప్రయోజనం చేకూరదన్నారు. ఆహార భద్రత, వ్యవసాయ శాఖలకు నిధుల కేటాయింపులు లేకుండా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్. లూర్దు మారయ్య, నాయకులు వంగూరి వెంకన్న, సౌడయ్య, నీలం సైదులు, జి.వెంకన్న, సుగుణమ్మ, బి.యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కనగల్: కేంద్ర బడ్జెట్‌లో విద్యకు నామమాత్రపు కేటాయింపులు చేశారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. కనగల్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం విద్యా రంగాన్ని కార్పొరేట్ పరం చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. పేదలకు విద్యను దూరం చేసే ఎత్తుగడను సహించేది లేదన్నారు. సమావేశంలో నాయకులు ఆకారపు నరేష్ కిరణ్, హరి, అభిలాష్, నాని, అంజి, యశ్వంత్, ప్రవీణ్ ఉన్నారు.

చెర్వుగట్టులో నాయకుల పూజలు



పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని బీఆర్ఎస్ నాయకులు మంగళవారం సందర్శించారు. దేవస్థానంలో బ్రహ్మోత్సవాల ప్రారంభం దృష్ట్యా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని, ప్రజలందరూ పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని రామలింగేశ్వర స్వామిని వేడుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో దేవస్థానం మాజీ చైర్మన్ మేకల రాజిరెడ్డి, పసునూరి శ్రీనివాస్, కమ్మంపాటి వెంకటయ్య, మేకల కరుణాకర్‌రెడ్డి, మోటె శంకర్, రేగట్టె శంకర్‌రెడ్డి, బాలెం బిక్షం, దాసోజు నర్సింహ్మాచారి, గౌరీదేవి నర్సింహ్మ, చీర మల్లేశ్, మచ్చ లింగయ్య, దాసోజు హరిశంకర్, దెండె శంకర్, వనం శంకర్, మోటె నాగరాజు, దండ లింగారెడ్డి, కట్ట బిక్షం, గుంటి నరేశ్, కట్ట రాంబాబు, దొడ్డి ముత్తయ్య, మల్లేశ్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పూజలు

చెర్వుగట్టు దేవస్థానంలో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా కాంగ్రెస్ నేతలు మంగళవారం పార్వతీ జడల రామలింగేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో మరింత ముందుకు సాగాలే ఆశీర్వదించాలని రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖఃసంతోశాలతో ఉండేలా దీవించాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, నేతకాని కృష్ణయ్య, మల్ల శంకర్, పున్నపురాజు యాదగిరి, రేగట్టె నర్సిరెడ్డి, వారాల రమేశ్, రేగట్టె రాజశేఖర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, గడుసు శశిధర్‌రెడ్డి, కొండేటి వేణు, పల్లె రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

రామగిరి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు అన్నారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కార్యాలయాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రారంభించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సర్వతోమ్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఆయనకు ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలు చేసిన అనుభవం ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు కాసం వెంకటేశ్వర్లు, గొంగిడి మనోహర్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, కాశమ్మ, శ్రీలతరెడ్డి ఉన్నారు.

పెరిగిన ఎంపీటీసీ స్థానం

మర్రిగూడ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మండలంలో కొత్తగా మరో ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో మున్నయ్య తెలిపారు. గతంలో మర్రిగూడలో 11ఎంపీటీసీ స్థానాలు ఉండగా అందులో రెండు ఎంపీటీసీ స్థానాలు నామాపురం, అంతంపేట నూతన మండలంగా ఏర్పడిన గట్టుప్పల్‌లోకి చేర్చారు. రెండు ఎంపీటీసీ స్థానాలు గట్టుప్పల్‌కు పోగా మర్రిగూడకు తొమ్మిది స్థానాలు మాత్రమే పరిమితమయ్యాయి. నామాపురం ఎంపీటీసీ పరిధిలో ఉన్న కొట్టాల, మేటిచందాపురం గ్రామాల్లో లెంకలపల్లి ఎంపీటీసీ స్థానంలో కలిసింది. ఆ రెండు గ్రామాలకు చెందిన ప్రజలను, మాజీ ప్రజాప్రతినిధులను, రాజకీయ నాయకులతో వారి అభ్యంతరాలు తెలుసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దీంతో ఎంపీడీవో మున్నయ్య రెండు గ్రామాలకు చెందిన వారిని పిలిపించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కొంతమంది శివన్నగూడ పరిధిలో ఈ రెండు గ్రామాలను కలపాలని, మరికొంతమంది కొట్టాల, మేటి చందాపురం, సరంపేటను కలిపి ఒక ఎంపీటీసీ స్థానంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ అభిప్రాయాల మేరకు కలెక్టర్ మంగళవారం సరంపేటను కొత్తగా ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేస్తూ అందులో మేటిచం దాపురం, కొట్లాటలను కలుపుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు. మండలంలో ప్రస్తుతం 9 ఎంపీటీసీ స్థానాలు ఉండగా నూతనంగా ఏర్పడ్డ సరంపేట ఎంపీటీసీ స్థానంతో 10 స్థానాలు పెరిగాయి.

పశువులకు గర్భకోశ వైద్య శిబిరం

మర్రిగూడ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దామెర బీమనపల్లి పరిధిలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి సురేందర్ మాట్లాడుతూ పశువులకు గర్భకోశ వ్యాధులు సోకకుండా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వాటిలో 50పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స చేసినట్లు తెలిపారు. మిగతా వాటికి కూడా పరీక్షలు నిర్వహించినట్లు గర్భకోశ వ్యాధి సోకకుండా వాటిని నివారించేందుకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 20గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసినట్లు, 35దూడలకు నట్ల నివారణ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. 40 గొర్రెలకు, 10 మేకలకు ముందస్తు రోగ నివారణకు మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్, నరేష్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

ఎర్రసానిగూడెంలో పశువైద్య శిబిరం

కట్టంగూరు: మండలంలోని ఎర్రసానిగూడెంలో పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పశుగర్భకోశ వ్యాధి నివారణ, చికిత్స కృత్రిమ గర్భధారణ పరీక్షలు నిర్వహించారు. 35గేదెలకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ చేసి మందులు పంపిణీ చేశారు. 45దూడలలకు నట్టల నివారణ మందులు తాగించారు. కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ రాజశేఖర్, పశువైద్యాధికారి శ్రావణి, వెటర్నరీ మదర్ డెయిరీ మిల్క్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గోపాలమిత్రలు చెరుకు శ్రీను, యాదగిరి, పజ్జూరి రేణుక ఉన్నారు.

'కుల గణన సర్వే గందరగోళం'

కట్టంగూరు, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే గందరగోళంగా ఉందని ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కోకన్వీనర్ ఎరకల మల్లేష్ అన్నారు. కట్టంగూరులో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో బీసీల శాతం తగ్గడం సర్వే పని తీరు సరిగా లేదని చెప్పకనే చెబుతోందన్నారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52శాతం ఉందని, ప్రస్తుత ప్రభుత్వం కుల గణనలో బీసీల జనాభా 46.25శాతం చూపించడం ఏమిటని ప్రశ్నించారు.

'వ్యవసాయ క్లస్టర్ భారం తగ్గించాలి'

కట్టంగూరు, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ఏఈవోలకు వ్యవసాయాన్ని ఒక క్లస్టర్ 10వేల నుంచి 20వేల ఎకరాల వరకు అప్పగించారని తగ్గించాలని కోరుతూ నియోజక వర్గంలోని ఏఈవోలు నకిరేకల్ డివిజన్ మంగళవారం నకిరేకల్‌లో ఏడీఏని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వివిధ మండలాల్లో ప్రతి ఏఈవో క్లస్టర్‌కు 5వేల ఎకరాలు మాత్రమే కేటాయించారని నకిరేకల్ డివిజన్‌లో పని చేసే ఏఈవోలకు 10వేల ఎకరాల నుంచి 20వేల ఎకరాలకు కేటాయించడం వల్ల పని ఒత్తిడి అవుతుందన్నారు. ప్రతి క్లస్టర్‌కు 5వేల ఎకరాలు మాత్రమే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పరుశరాములు, నవీన, కీర్తి, శ్రవణ్, లింగయ్య, బాలరాజు, నాగరాజు, ప్రదీప్ ఉన్నారు.

ఆంధ్రజ్యోతి ***
ANDHRAJYOTHY
నల్లగొండ
5
బుధవారం 5 ఫిబ్రవరి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు
దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980
నల్లగొండ :18004251442
యాదాద్రి :1800 425 7106
సూర్యాపేట :1800 425 1972

చికెన్ ధరలు
గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.131	210	240
సూర్యాపేట	రూ.130	200	230
నల్లగొండ	రూ.130	200	230


ఉష్ణోగ్రత గరిష్ఠం 31.0 । కనిష్ఠం 18.8


చెర్వుగట్టులో కల్యాణ మండపానికి పూలతో అలంకరణ



చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఇందిర దంపతులు గణపతి పూజలో కూర్చుని అఖండ దీపాన్ని వెలిగించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ●6లో..


చెర్వుగట్టులో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ పూజలు చేస్తున్న పండితులు

ప్రాజెక్టుల పనులు ముమ్మరం

» అమెరికా నుంచి చెన్నైకి చేరిన టన్నెల్ బేరింగ్ » త్వరలో ప్రారంభంకానున్న సొరంగమార్గం పనులు
» డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టు పనుల్లో కదలిక



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జిల్లాలోని ప్రాజెక్టుల పనుల్లో వేగం పెరిగింది. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు తాగు, సాగునీటిని అందించే పనులకు సీఎం రేవంత్‌రెడ్డి నిధులు కేటాయించడంతో పనులు చకచకా సాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని శ్రీశైలం సొరంగమార్గం, ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టు పనులు వేగిరం కావడంతో ఇటు రైతులు, అటు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం సొరంగమార్గం పనులు 2007లో రూ.1,925కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించగా నిధుల్లేక పనులు నిలిచిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ పనులపై దృష్టిసారించి యంత్ర పరికరాలకు ఆర్డర్ ఇచ్చింది. దీంతో టన్నెల్ బేరింగ్ యంత్రం అమెరికా నుంచి చెన్నైకి చేరింది. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా మన్నెవారిపల్లికి చేరుకోవడానికి మరో నెల రోజులు పట్టవచ్చని అధికారులు చెబుతున్నారు. డిండి ఎత్తిపోతల పథకంపై సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు పలు పర్యాయాలు సమీక్షలు నిర్వహించి ఏళ్ల నుంచి డిండి ఎత్తిపోతలకు నీరు అందించేందుకు క్యాబినెట్‌లో తీర్మానం చేసి, నిధులు కేటాయించడంతో ఆయా ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నక్కలగండి రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులందరికీ ప్రభుత్వం పరిహారం, పునరావాసం కల్పించింది.

●7లో.. - (ఆంధ్రజ్యోతి-దేవరకొండ)



చిక్కరు.. దొరకరు!

వ్యవసాయ అనుబంధరంగమైన ఉద్యాన పంటల సాగుపై ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నీలినీడలు అలుముకుంటున్నాయి. ఉద్యాన పంటలు ప్రధానంగా బత్తాయి, నిమ్మ, ఆయిల్‌పామ్‌తో పాటు బొప్పాయి, కూరగాయలు, పండ్లు, పూలు, అలంకరణ మొక్కలు అందులో భాగంగా ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం పాత ఉమ్మడి జిల్లాలో 59 మండలాలకు ఉన్న హెచ్‌వోలతోనే సరిపెడుతూ, ఉద్యానశాఖలో కొత్తగా ఒక పోస్టును కూడా పెంచలేదు. 8 నుంచి 10 మండలాలకు ఒక హెచ్‌వో (హార్టికల్చర్ అధికారి) మాత్రమే ఉండటంతో శాఖ పనితీరుపై రైతులు పెదవి విరుస్తున్నారు. హెచ్‌వోలు రైతులకు అందుబాటులో ఉండటం లేదని ఆరోపిస్తున్నారు.
- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

» రైతులకు అందుబాటులో ఉండని ఉద్యానశాఖ అధికారులు
» తోటలకు తెగుళ్లు సోకితే సలహాలు, సూచనలు కరువు
» పాత ఉమ్మడి జిల్లాలో హెచ్‌వోలతోనే కొనసాగుతున్న శాఖ
» భవిష్యత్‌లో తోటల విస్తరణకు విఘాతం

గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పండ్ల తోటల సాగులో దేశంలో నెంబర్‌వన్‌గా ఉండగా, కాలక్రమేణా అట్టడుగుకు పడిపోతోంది. గతంలో 3.50లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు ఉండగా, ప్రస్తుతం మూడు జిల్లాల్లో 70 నుంచి 80వేల ఎకరాలకు మించి పండ్ల తోటలు లేవు. ప్రభుత్వం ప్రస్తుతంఆయిల్‌పామ్, కూరగాయల సాగుపై దృష్టిసారించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయిల్‌పామ్ సుమారు 17వేల ఎకరాల్లో సాగవుతోంది. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 12వేల ఎకరాలు, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో 5వేల ఎకరాల్లో సాగవుతోంది. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సాహించాలనే ఆలోచనతో ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ఇస్తోంది. కూరగాయలు 6వేల ఎకరాల్లో సాగవుతున్నాయి. దొండ పందిర్లు 800 ఎకరాల్లో ఉండగా, ఇతర కూరగాయలు కూడా రైతులు సాగుచేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 90యూనిట్ల కూరగాయల సాగుకు నిధులు మంజూరు చేసింది. ఎన్నికల కోడ్ రావడంతో కొత్త పథకాలు మంజూరు చేసే అవకాశం లేకపోవగా, పాత పథకాలు వెనుకబడ్డాయి. ప్రస్తుతం ఒక్క నల్లగొండ జిల్లాలో మాత్రమే బత్తాయి 43వేల ఎకరాలకు పడిపోగా, నిమ్మ 9వేల ఎకరాల్లో సాగవుతోంది.

ధరల హెచ్చుతగ్గు...

బత్తాయి, నిమ్మకు సంబంధించి తరచూ మార్కెట్, ధరలపై గందరగోళంగా ఉంది. ఎప్పుడు ధర తగ్గుతుందో, ఎప్పుడు పెరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో రైతులు ఉన్నారు. దీంతో బత్తాయి, నిమ్మ తోటల సాగుకు వెనుకంజ వేస్తున్నారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగుకే మొగ్గు చూపుతుండగా, ఆ తరువాత కూరగాయాలు, నిమ్మ, బత్తాయిపై దృష్టి పెట్టింది. రానున్న రోజుల్లో సైతం రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగునే ప్రోత్సహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిమ్మ, బత్తాయికి తెగుళ్ల బెడద అధికంగా ఉండటం సమస్యగా మారింది. దీనికి తోడు నిమ్మకు మాత్రమే నకిరేకల్‌లో మార్కెట్ ఉండగా, బత్తాయికి మాత్రం ఉమ్మడి జిల్లాలో మార్కెట్ లేదు. దీంతో వ్యాపారులు, దళారులు రైతుల నుంచి బత్తాయి కొనుగోలు చేసి ఢిల్లీ, పశ్చిమబెంగాల్, ముంబై వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. హైదరాబాద్‌లో కూడా సరైన ధరలు దక్కని పరిస్థితి ఉంది. కరోనా సమయంలో బత్తాయి రైతులు తీవ్ర ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యానశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం, ప్రభుత్వం సైతం పట్టించుకోకపోవడంతో బత్తాయి, నిమ్మ రైతులు అయోమయంలో పడ్డారు. ఆయిల్‌పామ్ సాగువైపు రైతులు మొగ్గు చూపేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా మొక్కలు పంపిణీ చేసే కంపెనీల ప్రతినిధులకు అనుభవం లేక రైతులకు ఏదైనా సమస్య వస్తే వారికి వివరించి పరిష్కరించే పరిస్థితి లేదని తెలుస్తోంది. దీనికి తోడు హెచ్‌వోలు సైతం పండ్ల తోటల రైతులకు, ఆయిల్‌పామ్ సాగు రైతులకు అందుబాటులో ఉండటం లేదు. ఎవరైనా చిన్న, సన్నకారు రైతు ఫోన్ చేస్తే ఏదో ఒక మండలం, ఊరు పేరు

- మిగతా 7వ పేజీలో...


పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులతో ఎస్పీ శరత్‌చంద్ర పవార్

పతకాలు సాధించడం అభినందనీయం

ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి మీట్‌లో జిల్లా పోలీస్‌శాఖకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. కరీంనగర్‌లో జనవరి 28 నుంచి ఈ నెల 1వ తేదీ వరకు జరిగిన స్టేట్ స్పోర్ట్స్ మీట్‌లో వివిధ క్రీడాంశాల్లో జిల్లా పోలీసులు పతకాలు సాధించగా, వారిని మంగళవారం తన కార్యాలయంలో ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇదే స్ఫూర్తితో నిరంతరం సాధన చేస్తూ ముందుకు సాగాలన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయికి ఎదగాలన సూచించారు. స్టేట్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీస్ క్రీడాకారులు 800 మీటర్ల మెన్ అండ్ ఉమెన్‌లో రెండు బంగారు పతకాలు, స్విమ్మింగ్‌లో రెండు బంగారు, రెండు సిల్వర్, 1500 మీటర్ల ఉమెన్ పోటీల్లో ఒక సిల్వర్ మెడల్ సాధించారు. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో సిల్వర్, వాలీబాల్, కబడ్డిలో సిల్వర్, హాకీలో కాంస్య పతకాలు సాధించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు హరిబాబు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

చండూరు రూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): బాలింతలు, గర్భిణులు, మహిళలు, పిల్లలు పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలని ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (ఐజీడీ) డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సురేష్ బాబు, ఔట్‌రిచ్ వర్కర్ (ఓఆర్‌డబ్ల్యూ) అనురాధ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పుల్లెంల, కొండాపురం గ్రామాల్లో ఐటీసీ స్మార్ట్ ఇండియా సహకారంతో ఐజీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన అయోడిన్ లోపం నివారణ, పౌష్టికాహార ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అయోడిన్ లోపంతో గర్భిణులు, బాలింతలు, కౌమార బాలికలు పలు రుగ్మతలు ఎదుర్కొంటారని అన్నారు. పెరటి తోటల్లో కాలానుగుణంగా దొరికే పండ్లు, ఆకుకూరలు క్రమం విధిగా తినాలని సూచించారు. అయోడిన్ లోపంతో థైరాయిడ్, గాయిటర్ వంటి వ్యాధులు వస్తాయన్నారు. అంతా సమతుల్య ఆహారం, అయోడిన్ ఉప్పు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి


గ్రామీణ ఉత్పత్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయ సంఘాల మహిళలు జాతీయ స్థాయి వ్యాపారవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీటీడీలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం సహాయ మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన మినీ సరస్ ఫెయిర్-2025ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వశాఖల నుంచి అవసరమైన మద్దతు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తొలిసారి నల్లగొండలో ఉమ్మడి జిల్లా మహిళా సంఘాల సరస్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. మహిళా సంఘాల ఉత్పత్తులను సోషల్ మీడియా, అమెజాన్ లాంటి ఆన్‌లైన్ మార్కెట్‌లో కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలతోపాటు ప్రభుత్వ సిబ్బంది, అధికారులు మినీ సరస్‌ను సందర్శించి ఉత్పత్తులు కొనుగోలు చేసి మహిళా సంఘాలకు మద్దతు ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్ స్టాళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పేదరిక నిర్మూలన సంస్థ డైరెక్టర్ పీడబ్ల్యూ.జాన్సన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకుడు జి.కోటేశ్వరరావు, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎన్.పద్మ, పరిశ్రమల శాఖ జీఎం వి.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

నాంపల్లిలో రైతుల ధర్నా


నాంపల్లి విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

నాంపల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని మండలంలోని ఎస్‌డబ్ల్యూ లింగోటం రైతులు డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యతో తరచూ మోటార్లు కాలిపోతున్నాయని మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఎంపీటీసీ బెక్కం రమేష్ మాట్లాడుతూ, నెల రోజుల నుంచి విద్యుత్ సమస్యతో రైతులు సతమతమవుతున్నారని, ఈ విషయంపై అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించడంలేదన్నారు. గ్రామానికి లైన్‌మెన్ లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని వాపోయారు. అధికారులు స్పందించి గ్రామానికి లైన్‌మెన్‌ను కేటాయించడంతోపాటు విద్యుత్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు నల్లగాసు శ్రీశైలం, గడ్డి పుల్లయ్య, గోదాసు అంజయ్య, సురిగి నర్సింహ, తిరుమని పెద్ద భిక్షమయ్య, చిన్న భిక్షమయ్య, లింగయ్య, శివ, మల్లేష్, పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, గెలిచాక వాటిని తుంగలో తొక్కిందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతపల్లి సుభాష్, రేటినేని ముత్యపురావు, రమావత్ తులసిరాం, ఇస్లావత్ అభిషేక్, బషీర్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయి వైద్య సేవలందించాలి


పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

దామరచర్ల, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పేదలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ కేంద్రం బృందం ప్రతినిధులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బృందం సభ్యులు సందర్శించారు. ఇక్కడ అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల తీరును పరిశీలించారు. వైద్య సేవలు అందుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. పేదలకు పూర్తిస్థాయి వైద్య సేవలను అందించేలా పనిచేయాలని సూచించారు. కేంద్ర బృందంలో రీసెర్చ్ అధికారి కార్తీక్, డాక్యుమెంటేషన్ అధికారి దేవ్‌రాజ్, తదితరులు ఉండగా, వారి వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో గీతావాణి, మండల వైద్యాధికారి ఆడావత్ నాగేశ్వర్‌రావు, సిబ్బంది ఉన్నారు.

సేంద్రియం.. బహుళ ప్రయోజనం



వ్యవసాయ క్షేత్రంలో రమేష్‌ దంపతులు

తనకున్న కొద్ది భూమిలోనే సేంద్రియ ఎరువుల తో బహుళ పంటల సాగు చేపట్టి ఆదర్శంగా నిలుస్తున్నాడు త్రిపురారం మండలం కోమటిగూడెం గ్రామానికి చెందిన నక్క రమేష్‌. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైన వ్యవసాయంపై ఉన్న మక్కువతో సేంద్రియ సాగుతో మంచి ఫలితాలు సాధిస్తున్నాడు.
- (త్రిపురారం -ఆంధ్రజ్యోతి)

రైతులకు అవగాహన కల్పిస్తున్నా

రసాయానికి ఎరువులు వాడటం వల్ల భూమి, పర్యావరణం పూర్తిగా దెబ్బతిన్నాయి, పంటలు సరిగా పండటం లేదు. పక్క తరబడి రైతులు సేంద్రియ ఎరువులు వాడటం లేదు. దీంతో సేంద్రియ పద్ధతిపై దృష్టి సారించా. మనకు అందుబాటులో ఉన్న అతి తక్కువ ధరకు లభ్యమయ్యే పదార్థాలతోనే తయారు చేస్తున్నాను. ఈ పద్ధతి వల్ల చాలా తక్కువ పెట్టుబడి అవుతుంది. మొక్కల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.. తెగుళ్లు వ్యాప్తిని తట్టుకుంటుంది. మంచి దిగుబడులు సాధిస్తున్నాను. ఈ సేంద్రియ పద్ధతిపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాన కల్పిస్తున్నాను. - నక్క రమేష్‌



పందిరిలో విరగ కాసిన బీరకాయ

త్రిపురారం మండలం కంపసాగర్‌ పరిధిలోని కోమటిగూడెం గ్రామానికి చెందిన నక్క రమేష్‌ నిడమనూరు మండలం బొక్క మంతల పాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. తనకు ఉన్న ఎకరన్నర పొలం ఎడమ కాల్వకు అతి సమీపంలో ఉంది. నీరు పుష్కలంగా ఉన్న తోటి రైతుల మాదిరిగా వరి సాగు చేపట్టలేదు. పంట మార్పిడితో వినూత్నంగా కూరగాయల సాగుకు శ్రీకారం చుట్టాడు. 2015 సంవత్సరం నుంచి పందిరి ఏర్పాటు చేసి బీర, సొర, కాకర, టమాట, మిరప, గోకర, బెండ, క్యాబేజీ సాగు చేపట్టాడు. సాగుకు సంబంధించిన పుస్తకాలు, రైతులు అనుభవాలు, యూట్యూబ్‌ ద్వారా పంటలు సాగు చేసే విధానాన్ని పూర్తి స్థాయిలో తెలుసుకున్నాడు. ఆధునిక పద్ధతులను అనుసరించేవాడు. బిందు సేద్యం, కలుపు నివారణకు మాల్చింగ్‌, బోదెలు ఏర్పాటు చేసుకున్నాడు. ఏడాది పొడవునా మార్కెట్‌ను అనుసరించి పంటల సాగు చేస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్నాడు.

స్వయంగా సేంద్రియ ఎరువుల తయారీ

ప్రస్తుతం రసాయనిక ఎరువులు వినియోగం పెరిగింది. దాంతో భూమిలో పోషక విలువలు పడిపోవడంతో పాటు పెట్టుబడులు భారీగా పెరిగి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో రమేష్‌ సేంద్రియ సాగుకు మొగ్గు చూపాడు. ఆయన భార్య అలివేలు సహకారంతో ఏడాది పొడవునా కూరగాయలు పంటలు సాగు చేస్తున్నారు. ఏడాదికి రూ.3 లక్షల వరకు ఆదాయం సాధిస్తున్నారు. పొలంలో ప్రతి ఏటా 15 టన్నులు పశువులు, కోళ్ల ఎరువు, నాణ్యమైన పంట దిగుబడులకు ట్రైకోడెర్మావిరిడి, సూడోమోనాస్‌, తెగుళ్ల నివారణకు వేప, ఆముదం నూనెతో, పాటు అల్లం, వెలుల్లి, ఇంగువ, కర్పూరం కలిపిన మిశ్రమాన్ని వారం రోజులకోసారి పంటలపై పిచికారీ చేస్తూ ఎలాంటి తెగుళ్లను దరి చేరనీయ లేదు. మిశ్రమాలను స్వయంగా తయారు చేసుకుంటున్నారు. పర్యావరణం ఎలాంటి మేలు జరుగుతుందో తోటి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ పూజలు



మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడారం లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో జాతర సందర్భంగా బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్‌ రవీంద్రకుమార్‌ మంగళవారం పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రమావత్‌ రవీంద్రకుమార్‌ను శాలువా తో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు యెల్గూరి వల్లపురెడ్డి, రేటినేని ముత్యంరావు, ఆర్వపల్లి నర్సింహ, బోడ్డుపల్లి మహేందర్‌, ఎర్ర యాదగిరి, గోలిగిరి, రాయినబోయిన శ్రీనుయాదవ్‌, రమాదవత్‌ దామోదర్‌, వెంకట్‌, రవి, కృష్ణయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ గోవింద్‌ యాదవ్‌కు నివాళి

మండలంలోని ఎల్లాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుండాల గోవింద్‌ యాదవ్‌ మంగళవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే రమావత్‌ రవీంద్రకుమార్‌, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్‌ వేర్వేరుగా గోవింద్‌ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు యెల్గూరి వల్లపురెడ్డి, రేటినేని ముత్యంరావు, ముచ్చర్ల శ్రీకాంత్‌యాదవ్‌, పాల్వాయి రంగారెడ్డి, ఆర్వపల్లి నర్సింహ ఉన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



చింతపల్లిలో మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

చింతపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగేందుకు బడ్జెట్‌ ప్రవేశపెట్టడంతో చింతపల్లి మండ లం లోని బీజేపీ నాయకులు ప్రధాని మోదీ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు సముద్రాల నగేష్‌ మాటాడుతూ బీజేపీ పాలనలో అన్ని వర్గాల నాయ్యం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు శివర్ల రమేష్‌ యాదవ్‌, బొడ్డు మహేష్‌, వెన్నం శేఖర్‌, గొడుగు శ్రీనివాస్‌, కుందేళ్ల శ్రీశైలం, గజ్జె అభినవ్‌ పాల్గొన్నారు.

నాగం వర్షిత్‌రెడ్డికి శుభాకాంక్షలు



వర్షిత్‌రెడ్డిని సన్మానిస్తున్న దేవరకొండ నియోజకవర్గ బీజేపీ నేతలు

దేవరకొండ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన నాగంవర్షిత్‌రెడ్డిని నల్లగొండలో పార్టీ కార్యాలయంలో దేవరకొండ బీజేపీ నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలో పేతం చేయాలని వర్షిత్‌రెడ్డి సూచించినట్లు బీజేపీ నేతలు తెలిపారు. వర్షిత్‌రెడ్డిని కలిసి సన్మానించినవారిలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు వస్కుల సుధాకర్‌, నేతలు జల్దాభాస్కర్‌, సహదేవ్‌, రాజు ఉన్నారు.

లక్ష డప్పుల ప్రదర్శనను జయప్రదం చేయాలి



నిడమనూరులో పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్‌ నాయకులు

నిడమనూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఈనెల 7న ఎమ్మార్పీఎస్‌ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వెయ్యి గొంతులు- లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో మహాప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను జాప్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. మహాప్రదర్శన కార్యక్రమానికి మాదిగలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పోలే డేవిడ్‌, బొజ్జ చిన్నామాదిగ, మోసాల శ్రీను, వింజమూరి కరుణాకర్‌, ఆదిముళ్ల భాస్కర్‌, జన్నపాల రమేష్‌, గన్నెపాక లక్ష్మణ్‌, కేవీటీ, బొజ్జ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి



సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్‌ మాజీ వైస్‌ చైర్మన్‌ మల్లేష్‌

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి చూపారని మున్సిపల్‌ మాజీ వైస్‌ చైర్మన్‌ డబ్బికార్‌ మల్లేష్‌, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్‌ అన్నారు. మంగళవారం నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్‌ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన తరువాత విద్యారంగాన్ని పూర్తి నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందన్నారు. నూతన జాతీయ విద్యా విధానంపై చూపిన శ్రద్ధ విద్యారంగానికి నిధులు కేటాయించడంలో చూపలేకపోయిందన్నారు. విద్యా, వైద్య రంగాల్లో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. కొఠారి కమీషన్‌ సూచించిన విధంగా విద్య అభివృద్ధికై ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్‌ కమిటీ అధ్యక్షుడు జగన్‌నాయక్‌, కార్యదర్శి కుర్ర సైదానాయక్‌, బాలికల ప్రతినిధి ప్రసన్న, నాయకులు వీరన్న, సంపత్‌, మణి, అనిల్‌, అఖిల్‌, బన్ని, ప్రవీణ్‌ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాశన

చింతపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మం డలకేంద్రంలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్‌ ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు అన్నప్రాశన చేశారు. కార్య క్రమంలో అంగన్‌వాడీ టీచర్‌ ఆర్‌.పద్మావతి పాల్గొన్నారు.

రైతు సేవా సహకార సంఘం తనిఖీ



వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఏడీఏ శ్రీలక్ష్మి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి) : కొండమల్లేపల్లి రైతు సేవా సహకార సంఘాన్ని దేవరకొండ ఏడీఏ శ్రీలక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా అందుబాటులో ఉందని, అవసరమున్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌ కార్డు జిరాక్స్‌ అందజేసి యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. ఆమె వెంట ఏవో జానకీరాములు, సీఈవో తిరుపతిరెడ్డి ఉన్నారు.

బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడి హౌస్‌ అరెస్ట్‌

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): బీసీల అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మంగళ వారం పోలీసులు బీఆర్‌ఎస్‌ కొండమల్లేపల్లి మండలాధ్యక్షుడు రమావత్‌ దస్రూనాయక్‌ను హౌస్‌ అరెస్ట్‌ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ప్రభుత్వం బీసీలపై సవితి తల్లి ప్రేమ చూపిస్తోందని, రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన విషయాన్ని కాంగ్రెస్‌ గుర్తుంచుకోవాలని అన్నారు.

పెండింగ్‌ వేతనాలు చెల్లించాలి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి) : మిషన్‌ భగీరథ కార్మికులకు ఎనిమిది నెలల పెండింగ్‌ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి కోరారు. ఈ మేరకు పెండ్లిపాకల మిషన్‌ భగీరథ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులతో కలిసి మంగళవారం మిషన్‌ భగీరథ ఎస్‌ఈ కరుణాకర్‌రెడ్డి, డీఈ హైమాద్‌, క్వాలిటీ కంట్రోల్‌ రామచంద్రం రావుకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా వేతనాలు చెల్లించక పోవడంతో కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వడ్డీ అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వెంటనే పెండింగ్‌ వేతనాలను విడుదల చేయాలని కోరారు. వినతిపత్రం అంద జేసిన వారిలో రమావత్‌ నరేష్‌, జగపతిరావు, కృష్ణ, ఆర్‌.రవి తదితరులున్నారు.

రంజాన్‌కు ఏర్పాట్లు చేయండి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): వక్ఫ్‌బోర్డ్‌ ఆధీనంలోని స్థానిక సరాయే మీరాలం మసీద్‌లో రంజాన్‌ ఏర్పాట్లు చేయాలని ముస్లిం ఎండీ అస్లాం, ఎంఏ సమీఖాద్రీ కోరారు. ఈ మేరకు మంగళవారం సబ్‌కలెక్టర్‌ నారాయణ అమిత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మసీద్‌ కమిటీ పదవీకాలం గత నవంబర్‌ 16 నాటికి ముగిసినందున మస్జీద్‌ కార్యకలాపాలను నిర్వహించాల్సి బాధ్యత వక్ఫ్‌బోర్డుపై ఉందన్నారు. రంజాన్‌ ఉపవాసాల మాసం మార్చి 1 నుంచి ప్రారంభమవుతున్నందున మసీద్‌కు సున్నాలు వేయడం, నీటిసరఫరా, విద్యుత్‌ సౌకర్యం కల్పించడం లాంటి పనులు చేపట్టాల్సివుందన్నారు. వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో అధికారిని ఏర్పాటు చేసి రంజాన్‌ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు మసీద్‌ సన్నద్ధం చేయాలని సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం నేతలు ఎండీ ముజీబ్‌, ఎండీ. ఆరీఫ్‌, జహంగీర్‌, మోహిద్‌, అయూబ్‌ పాల్గొన్నారు.

పోలీస్‌ స్పోర్ట్స్‌మీట్‌లో ప్రతిభ

నాగార్జునసాగర్‌, తిరుమలగిరి (సాగర్‌),ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : కరీంనగర్‌లో 3న నిర్వహించిన రాష్ట్ర పోలీస్‌ స్పోర్ట్స్‌ అండ్‌ గేమ్స్‌ మీట్‌లో జిల్లా పోలీసులు ప్రతిభ చూపారు. సాగర్‌ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్‌ జావీద్‌, తిరుమలగిరి(సాగర్‌)లో పనిచేస్తున్న షేక్‌ అలీ అహ్మద్‌ బ్యాడ్మింటన్‌లో సిల్వర్‌ మెడల్‌, హాకీలో కాంస్య పతకం సాధించినట్లు సీఐ బీసన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పతకాలను సాధించిన కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌ సీఐ, బీసన్న అభినందించారు.



ఎస్పీ నుంచి సర్టిఫికెట్‌ను అందుకుంటున్న కానిస్టేబుళ్లు అలీ అహ్మద్‌, జావిద్‌

భక్తి శ్రద్ధలతో రథసప్తమి



దేవరకొండ మార్కండేయ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మిర్యాలగూడ టౌన్‌,ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): రథసప్తమి వేడుకలను మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవా రుజామునలేచి స్నానాలు చేసి సూర్య దేవుడికి నమస్కరించి పూజలు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని రైల్వేకాలనీ దత్తా శ్రమం, సాయి నగర్‌ కనకదుర్గా, ఉమామహేశ్వర, కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో నిర్వహించిన పూజలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. దత్తాశ్రమంలో ఆలయ పూజారి అజయ్‌ త్రిపాఠి ముగ్గుతో సూర్యుడి బొమ్మ వేసి పూలతో అలంకరణ చేసి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమాల్లో గుండా శ్రీనివాస్‌, నరేందర్‌, విక్రమ్‌, అంజి బాబు, పద్మ, పాల్గొన్నారు.

దేవరకొండ : పట్టణంలోని మార్కండే య స్వామి ఆలయంలో అభిషేకం, హారతి వేద మంత్రాలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ నిర్వాహకులు వనం జగదీశ్వర్‌, శేరిపల్లి ఎల్లయ్య, పంగునూరి లింగయ్య, రవి కుమార్‌, విజయలక్ష్మి పాల్గొన్నారు.

బోధిధర్మ బయో కార్యాలయం ప్రారంభం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాద్రిపాలెంలో బోధిధర్మ బయో ఎంజైమ్‌ అడ్మినిస్ట్రేషన్‌ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం ప్రారంభించారు. చిరకాలంగా ఈ ప్రాంత ప్రజలకు ఆయుర్వేద వైద్యం ద్వారా సేవలు అందిస్తున్న పండిట్‌ శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో బయో ఎంజైమ్‌ప్లాంట్‌ ఏర్పాటుచేయడం అభి నందనీ యమన్నారు. క్యాన్సర్‌ రోగులకు నిరంతరం సేవ చేయడమే లక్ష్యంగా బయో ఎంజైమ్‌ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని బోధిధర్మ ఆయుర్వేద పీఠం డాక్టర్‌ పండిట్‌ శ్రీనివాస్‌ అన్నారు. కార్యక్రమంలో సెంట్రల్‌ సెన్సార్‌బోర్డు డైరెక్టర్‌ ఉపేందర్‌ గు ప్తా, దుర్గంపూడి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

బీసీ జనాభాపై ప్రభుత్వం తప్పుడు సర్వే



అంబేద్కర్‌ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘం నేతలు

దేవరకొండ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): బీసీ జనాభా పై ప్రభుత్వం తప్పుడు సర్వే లెక్కలు చూపుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్‌ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం దేవరకొండలో నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్‌కు పూల మాల వేసి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని, సమగ్ర కుల సర్వే చేయిస్తామని చెప్పి సర్వేలో తప్పుడు లెక్కలతో మరోసారి బీసీ సమాజాన్ని మోసం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో చౌల్లేటి భాస్కరాచారి, కూరెళ్ల కృష్ణాచారి, చంద్రమౌళి, తోటపల్లి శ్రీను, ఆంజనేయులు, గోపి పాల్గొన్నారు.

ఎంపీడీవోగా రమేష్‌



అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మండల ఎంపీడీవోగా ఎం.రమేష్‌ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవోగా పనిచేస్తున్న రమేష్‌ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందించేలా తనవంతుగా కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మందకృష్ణకు శుభాకాంక్షలు

హాలియా, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్‌ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లోని ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంద కృష్ణమాదిగకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మా నించారు. ఈనెల 7న జరిగే లక్షల డప్పులు, వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని నాగార్జునసాగర్‌ నియోజకవర్గ మాదిగలకు పిలుపునిచ్చారు.

బీసీలకు అన్యాయం చేసే యత్నాలు మానుకోవాలి

మిర్యాలగూడ టౌన్‌, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): బీసీలకు అన్యాయం చేసే యత్నాలు ప్రభుత్వం మానుకోవాలని బీఆర్‌ఎస్‌ యువజన విభాగం నాయకుడు కాతోజు వినోద్‌ కుమార్‌ అన్నారు. స్థానికంగా మంగళవారం మాట్లాడుతూ కాంగ్రెస్‌ ప్రభుత్వం రాష్ట్రంలో తప్పుడు సర్వే చేయించిందన్నారు. జనాభాలో సుమారు 60 శాతమున్న బీసీ లను 46 శాతంగా చూపే ప్రయత్నం చేసున్నదని ఆరోపించారు. తప్పుడు గణాంకాలతో స్థాని క ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గించి మరో మారు బీసీలను మోసం చేసే ఎత్తుగడలను చిత్తు చేయాల్సిన అవసరం బీసీ నాయకులపై ఉందన్నారు.

ఫీల్డ్‌ అసిస్టెంట్‌పై కేసు వెనక్కి తీసుకోవాలి

వేములపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా గోవర్ధనగిరి ఉపాధి హామీ ఫీల్డ్‌అసిస్టెంట్‌ వెంకటస్వామిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఫీల్డ్‌ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు అంకెపాక జనార్దన్‌ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత నెల 30న ఉపాధి హామీ పనుల్లో జరిగిన ప్రమాదంలో గోవర్ధనగిరిలో ఇద్దరు మహిళా కూలీలు మృతిచెందడానికి ఫీల్డ్‌ అసిస్టెంట్‌ను బాధ్యుడిగా చేస్తూ కేసు నమోదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో చెరుకూరి మల్లేశం, సైదులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని బుడ్డోనితండాలో మాఘ మాసాన్ని పురస్కరించుకొని వలియా బావోజి ఆధ్వర్యంలో తిరుపతి యాత్ర నిర్వహించే ఆలయ పూజల్లో భాగంగా మంగళవారం శ్రీ వేంకటేశ్వరస్వామికి అగ్నిగుండ హారతి ఇచ్చారు. ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష అనంతరం ఈ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముడావత్‌ వెంకటేష్‌నాయక్‌, పాండు నాయక్‌, చందునాయక్‌, శంకర్‌నాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి : మాజీ ఎమ్మెల్సీ



దేవరకొండ : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌

దేవరకొండ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని, ఉపాధ్యాయులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌ అన్నారు. దేవరకొండలో మంగళవారం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి శ్రేయస్సు కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జాక్టో చైర్మన్‌ సదానందగౌడ్‌, కార్య దర్శి కోళ్ల కృష్ణుడు, ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, టీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్‌, ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్‌ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, రవి కుమార్‌యాదవ్‌, నారాయణ, రాందాస్‌ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హాలియా, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): హాలియా పట్టణంలోని లక్ష్య ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు నాయకులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా అలరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్‌ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు ఎన్‌.సతీష్‌, ఎన్‌.విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్‌ శ్రీనివాస్‌, పాల్గొన్నారు.

● చింతపల్లి : మండలంలోని వెంకటేశ్వం నగర్‌(మాల్‌) శాంతినికేతన్‌ హైస్కూల్‌లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు సీఎం, కలెక్టర్‌, డీఈవో, ఉపాధ్యాయ తదితర పాత్రలను పోషించి ప్రతిభ చాటారు.

అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్‌, ప్రిన్సిపాల్‌ బోదాసు శ్రీనివాస్‌, బహుమతుల దాతలు అంగిరేకుల గోపాల్‌ లక్ష్మమ్మ దంపతులు, అధ్యాపక బృందం ప్రసాద్‌, జోమన్‌, మల్లయ్య, బుగ్గయ్య, గౌతమి, సాధన, కావేరి, మంజుల పాల్గొన్నారు.



హాలియా: లక్ష్య పాఠశాల స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు